జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 14 సంచిక 312 విశాఖపట్నం | బుధవారం 28 జులై 2021 | 8 పేజీలు | వెల : 5.00



## కేంద్రమంత్రి గడ్కరీతో వైఎస్సార్‌సీపీ ఎంపీల భేటీ

ఢిల్లీ:జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రమంత్రి గడ్కరీతో వైఎస్సార్‌సీపీ ఎంపీలు సమావేశమయ్యారు. సబ్బవరం – నర్సీపట్నం– తుని మధ్య రోడ్లను జాతీయ రహదారులుగా అభి వృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు.

ట్రైబల్ ఏరియాలో ఇంటి నిర్మాణానికి కేంద్రం రూ.3 లక్షలు ఇవ్వాలి: ఎంపీ మాధవి

ట్రైబల్ ఏరియాలో ఇంటి నిర్మాణానికి కేంద్రం రూ.3 లక్షలు ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ ఎంపీ మాధవి విజ్ఞప్తి చేశారు. లోక్‌సభలో మంగళవారం ఆమె మాట్లాడుతూ, పీఎమ్ఏవై కింద 350 చదరపు అడుగుల ఇంటి నిర్మాణానికి కేంద్రం ఇస్తున్న రూ.1.8 లక్షలు సరిపోవడం లేదని కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. గిరిజనుల నివాసి త ప్రాంతాల్లో దాన్ని రూ.3 లక్షలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

### కోవిడ్‌పై నిరంతరం...

# అప్రమత్తంగా ఉండాలి: జగన్

## రాష్ట్రంలో కోవిడ్‌ను బాగా అరికట్టగలిగాం
## స్పందన కార్యక్రమంలో సీఎం వైఎస్ జగన్

అమరావతి:జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో కోవిడ్‌ను బాగా అరికట్టగలిగామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. స్పందన కార్యక్రమంపై ఆయన మంగళవారం కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, కోవిడ్‌పై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. కరోనా అనుమానంతో ఎవరైనా వస్తే ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయాలన్నారు. కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు ఈ–క్రాప్‌పై



దృష్టి ఉంచాలని సీఎం సూచించారు. ఈ–క్రాప్ జరగని రైతు ఉండకూడదని, డాక్యుమెంట్ల పేరుతో రైతులను ఇబ్బంది పెట్టకూడదన్నారు. కచ్చితంగా అడ్వైజరి సమావేశాలు జరగాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్‌బీకేలో రైతుల నుంచి వచ్చే సలహాలు తీసుకోవాలన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని తెలిపారు. నకిలీ విత్తనాలు, ఎరువులు మార్కెట్‌లోకి రాకుండా చూడాలని అధికారులను సీఎం వైఎస్ జగన్ ఆదేశించారు. జగనన్న పచ్చ తోరణం కింద ఆగస్టు 15 నుంచి 31 వరకు కోటి మొక్కలు నాటేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, మొక్కలు నాటడమే కాదు.. సంరక్షణ బాధ్యత కూడా తీసుకోవాలని సీఎం వైఎస్ జగన్ సూచించారు.



# రాలిన పసి మొగ్గలు

### నలుగురు చిన్నారులను మింగేసిన పెద్దేరు
### తల్లిదండ్రులు కన్నీరుమున్నీరు
### పెద్దలతో పాటు బట్టలు ఉతికేందుకు వెళ్లిన చిన్నారులు

విశాఖపట్నం: జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: అంతవరకు ఆనందంగా చిందులేసిన చిన్నారుల ముఖాలు వాడిపోయాయి.. నిత్యం కిలకిల నవ్వులతో తల్లిదండ్రులకు కన్నుల పండువగా నిలిచే ఆ ఇంటి దీపాలు ఆరిపోయాయి.. నలుగురు చిన్నారుల మృతితో వారి తల్లిదండ్రులకు గర్భశోకం మిగిలింది.. మాడుగుల మండలం జమ్మదేవిపేట పంచాయితీ లోవ గవరవరంలో ఈ దుర్ఘటన చోటు చేసుకుంది. తల్లిదండ్రులు పెద్దేరు కాలువకు దుస్తులు ఉతకడానికి వెళ్లారనుకొని వంతాల వెంకట ఝాన్సీ (10), వంతాల వెంకటగౌతమ్ షర్మిల (భవ్య) (7), వంతాల జాహ్నవి (11), నీలాపు మహీధర్ (7) ప్రమాద స్థలానికి వెళ్లారు. అక్కడ తల్లిదండ్రులు లేకపోవడంతో నీటిలో దిగి ప్రమాదానికి లోనయ్యారు. వారంతా దగ్గరి బంధువులే.. వరుసకు అన్నదమ్ముల పిల్లలే. గంట వ్యవధిలోనే ఈ దారుణం జరిగింది. నాలుగు కుటుంబాల్లో కలత రేపింది.

# మోదీతో మమత భేటీ

న్యూఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఢిల్లీలో మంగళవారం భేటీ అయ్యారు. బెంగాల్ సీఎంగా మూడోసారి ఎన్నిక అయ్యాక మోదీతో ఆమె భేటీ కావడం ఇదే తొలిసారి. కాగా ఈ భేటీ అనంతరం ఆమె మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి మరిన్ని కొవిడ్ టీకాలు అవసమని ప్రధానికి తెలియజేసినట్లు పేర్కొన్నారు. ఇక ఈ మధ్య సంచలనంగా మారిన పెగాసస్ అంశంపై ప్రధాని అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తే బాగుండేదని మమత




అభిప్రాయపడ్డారు. "ప్రధానితో ఇది మర్యాదపూర్వక సమావేశం మాత్రమే. అయితే మీటింగ్ సమయంలో మా రాష్ట్రానికి మరిన్ని కోవిడ్ టీకాలు, మందులు కావాలన్ని అంశాన్ని లేవనెత్తాను. అలాగే రాష్ట్ర పేరు మార్పు అంశాన్ని కూడా లేవనెత్తాను. ఈ అంశాన్ని పరిశీలిస్తామని ఆయన అన్నారు" అని మమతా బెనర్జీ అన్నారు. ఇంకా ఆమె మాట్లాడుతూ "పెగాసస్ మీద ప్రధానమంత్రి అఖిలపక్ష సమావేశం నిర్వహించాలి. ఈ కేసును సుప్రీంకోర్టు మానిటర్ చేయాలి" అని ఆమె అన్నారు. పశ్చిమబెంగాల్‌లో ఎన్నికల వేళ మోదీ–దీదీ మధ్య మాటల యుద్ధం సాగింది. విమర్శలు పతాక స్థాయికి చేరుకున్నాయి. బీజేపీ, టీఎంసీ నేతలు ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకున్నారు. **(మిగతా 2లో..)**

### ఆర్థికసంఘం సిఫారసుల మేరకే ...

# ఏపీకి రుణాలు: కేంద్రం

ఢిల్లీ: ఆర్థిక సంఘం సిఫారసుల మేరకే ఆంధ్రప్రదేశ్‌కు రుణాలు తీసుకునేలా అనుమతించామని కేంద్ర ఆర్థిక శాఖ రాజ్యసభలో మంగళవారం తెలిపింది. 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ప్రతి రాష్ట్రానికి రుణ పరిమితి నిర్దేశించామని పేర్కొంది. 15వ ఆర్థిక సంఘం జీఎస్‌డీపీ ఆధారంగా ఆయా రాష్ట్రాల ఆర్థిక ప్రణాళికలు సూచనలు చేస్తోందని కేంద్రం వివరించింది. జీఎస్‌డీపీలో 4 శాతం వరకు రుణాలు తీసుకునేలా అనుమతించామని కేంద్రం వెల్లడించింది.



## ఏపీ ఉన్నత విద్యా మండలి కీలక నిర్ణయం

### ఈ ఏడాది ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజ్ తొలగింపు

విజయవాడ: జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది ఎంసెట్‌లో ఇంటర్ వెయిటేజ్ తొలగించింది. ప్రతీ ఏటా ఇంటర్ మార్కులు ఆధారంగా ఎంసెట్‌లో 25శాతం వెయిటేజ్ ఇస్తున్న ఉన్నత విద్యామండలి.. కోవిడ్ కారణంగా ఇంటర్ పరీక్షలు రద్దు నేపథ్యంలో ఈ ఏడాది వెయిటేజ్ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. వంద శాతం ఎంసెట్ ప్రవేశ పరీక్షలో ప్రతిభ ఆధారంగానే.. అగ్రికల్చర్, ఇంజినీరింగ్ విభాగాల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు ఉన్నత విద్యామండలి వెల్లడించింది.

## ఏపీలో 2 మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులు: మేకపాటి



అమరావతి: జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో 2 మల్టీ మోడల్ లాజిస్టిక్ పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు పరిశ్రమలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి తెలిపారు. త్వరలో ప్రత్యేక లాజిస్టిక్ పాలసీ–2021ను అమలులోకి తేనున్నట్లు వెల్లడించారు. లాజిస్టిక్ పాలసీ –2021 పై ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తరహాలో ఈజ్ ఆఫ్ లాజిస్టిక్స్ ఉంటుందన్నారు. మౌలిక సదుపాయలకు పెద్దపీట వేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. మంత్రి మేకపాటి అధ్యక్షతన పరిశ్రమల శాఖపై సమీక్ష నిర్వహించారు.

# కర్ణాటక కొత్త సీఎంగా బసవరాజ్ బొమ్మై


బెంగళూరు: కర్ణాటకలో యడియూరప్ప రాజీనామాతో కొత్త వారసుడు ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. కొత్త ముఖ్యమంత్రిగా బసవరాజ్‌బొమ్మైని భాజపా ఖరారు చేసింది. కర్ణాటకఓటర్లలో అత్యధిక ప్రాబల్యం కలిగిన లింగాయత్ సామాజిక వర్గానికే మళ్లీ సీఎం పీఠాన్ని అప్పగిస్తూ కమలనాథులు నిర్ణయం తీసుకున్నారు. బసవరాజ్ బొమ్మై ఎంపికపై భాజపాలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు సమాచారం. కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, ధర్మేంద్ర ప్రధాన్ సమక్షంలో కొత్త సీఎంను ఎంపిక చేశారు. ప్రస్తుతం రాష్ట్ర హోంమంత్రిగా కొనసాగుతున్న బొమ్మై.. మాజీ సీఎం ఎస్ఆర్ బొమ్మై కుమారుడు. యడియూరప్పకు కూడా అత్యంత సన్నిహితుడిగా ఆయనకు పేరుంది.

రేపు ప్రమాణ స్వీకారం!

మరోవైపు, భాజపా శాసనసభాపక్ష సమావేశం బెంగళూరులో కొనసాగతోంది. ఈ సమావేశానికి భాజపా అధిష్ఠానం పరిశీలకులుగా నియమించినకేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర భాజపా వ్యవహారాల ఇంఛార్జి అరుణ్ సింగ్, ఆపద్ధర్మ సీఎంగా కొసాగుతున్న యడియూరప్ప హాజరయ్యారు. బొమ్మై ప్రస్తుతం జీఎస్టీ కౌన్సిల్‌కు కర్ణాటక నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కొత్త సీఎంగా బుధవారం ప్రమాణస్వీకారం చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం.

బొమ్మై వైపే అధిష్ఠానం మొగ్గు

మరోవైపు, కొత్త సీఎం రేసులో రాష్ట్రగనుల శాఖమంత్రి మురుగేశ్ నిరానీ, ఎమ్మెల్యే అరవింద్ బెల్లాట్,భాజపా జాతీయ ప్రధాన కార్యదర్శిసీటీ రవి, డిప్యూటీ సీఎం అశ్వథ్ నారాయణ్, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషీ, ప్రభుత్వ చీఫ్ విప్ సునీల్ కుమార్ తదితర కీలక



నేతల పేర్లు కూడా ప్రధానంగా వినబడినప్పటికీ రాష్ట్రంలో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొనిబొమ్మై వైపే భాజపా అధిష్ఠానం మొగ్గుచూపింది.

యడియూరప్ప తన ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్టు నిన్న మధ్యాహ్నం ప్రకటించినప్పట్నుంచి ఆయన వారసుడు ఎవరు? అనే అంశంపై ఉత్కంఠ కొనసాగుతూ వస్తోంది. యడ్డీ తన రాజీనామా లేఖను గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌కు పంపగా.. ఆయన ఆమోదం తెలిపిన విషయం తెలిసిందే. లింగాయత్ వర్గంలో బలమైన నేతగా ఉన్న యడియూరప్ప స్వచ్ఛందంగానే పదవి నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా రాష్ట్ర రాజకీయాల్లో క్రియాశీలకంగా పనిచేస్తానని, పార్టీ బలోపేతంపై దృష్టి పెడతానని కూడా ఇప్పటికే ప్రకటించారు.



# చేపల చెరువుల్లో రొయ్యలు సాగు

ఏలూరు, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: చేపల చెరువులకు అనుమతులు తీసుకుని ఆపేరుతో అనధికారికంగా రొయ్యల సాగు చేస్తున్నా అధికారులకు పట్టడం లేదు. ఈ రొయ్యల సాగుతో పంట భూములు కలుషితమై చౌడుబారుతున్నాయి. రొయ్యల చెరువుల నుంచి విడుదలయ్యే కలుషిత నీటితో భూగర్భ జలాలు కలుషితమై పంట భూములతో పాటు గట్ల వెంబడి ఉండే కొబ్బరి చెట్లు, తాడిచెట్లు సైతం మోడుబారిపోతున్నాయి. చెరువుల తవ్వకాలప్పుడు పర్యవేక్షించాల్సిన రెవెన్యూ, ఫిషరీస్ డిపార్టుమెంట్ల అధికారులు మామూళ్ల మత్తులో కూరుకుపోవడంతో చెర్వుల యజమానులు ఆడింది ఆటగా పాడింది పాటగా సాగుతోంది. జిల్లాలో ఈ విధంగా అనధికారకంగా రొయ్యల సాగు సుమారు 2 వేల హెక్టార్లలో సాగుతున్నట్టు అంచనా. ఒక్క పెరవలి మండలంలోనే కానూరు, నడుపల్లి, కానూరు అగ్రహారం, ఉసులమర్రు, తీపర్రు గ్రామాల్లో చేపల చెపల చెర్వుల తవ్వకాలకు 950 ఎకరాలకు అనుమతులు ఇచ్చారు. వీటిలో కేవలం 150 ఎకరాల్లో చేపల సాగు జరుగుతుండగా మిగిలిన 800 ఎకరాల్లో రొయ్యల సాగు చేస్తున్నారు. ఇప్పటికే కానూరు, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు గ్రామాల్లో తాగునీటికి ప్రజలు ఇబ్బందులు ఎదర్కొంటున్నారు. ఇదేవిధంగా కొనసాగితే భవిష్యత్తులో స్వచ్ఛమైన తాగునీరు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. చేపల చెరువుల యజమానులు వాల్టా చట్టానికి తూట్లు పొడుస్తున్నారు. దీనికి అధికారులు కూడా వంత పాడుతున్నారు. చేపల చెరువులు, పంటభూమల వద్ద బోరు వేయాలంటే సబంధిత శాఖ అనుమతి తప్పనిసరి. కానీ పెరవలి మండలంలో ఎలాంటి అనుమతులు లేకుండానే బోర్లు వేశారు. అయినా ఎలాంటి చర్యలూ లేవు. ఏ చెర్వు యజమాని అనుమతులు తీసుకోకుండా బోర్లు వేశారు. గతంలో ఆప్రాంతంలో బోరు ఉంటే మరో బోరుకు అనుమతి ఇవ్వకూడదు. మరో బోరు వేయాలంటే పాత బోరు పూర్తిగా పాడైయిందని నిర్ధారించిన తరువాత మాత్రమే కొత్తదానికి అనుమతి ఇవ్వాలి. ఒకబోరు వేసిన చోట నుంచి మరో బోరు వేయడానికి 250 మీటర్ల దూరం ఉండాలి. అప్పుడే కొత్తబోరుకి అనుమతి ఇవ్వాలి. కానీ ఇక్కడ ఒకే చెర్వు వద్ద మూడు నుంచినాలుగు బోర్లు వేసి భూగర్భ జలాలను దుర్వినియోగం చేస్తున్నారు. ఈగ్రామాల ఆయకట్టు ప్రకారం మొత్తం కానూరు, కానూరు అగ్రహారం, ఉసులుమర్రు, తీపర్రు గ్రామాల్లో కేవలం 350 బోర్లు వేయాల్సి ఉండగా ఇక్కడ మాత్రం 800 బోర్లు పైనే ఉన్నాయి. వాల్టా చట్టం ప్రకారం ఉప్ప నీటిని పైకి తీసుకురావాలంటే ప్రత్యేక అనుమతి ఈ శాఖ వద్ద తీసుకోవలసి ఉంది. అలా తీసుకున్న దాఖలాలు ఎక్కడా లేవు. అంతే కాకుండా పంటభూములు ఉన్న చోట ఈ బోర్లకు అనుమతి ఇవ్వకూడదు. కానీ ఈ నిబంధనలు ఏమీ పాటించకుండానే ఇష్టారాజ్యంగా బోర్లు వేసి రొయ్యల సాగు చేస్తున్నారు.

# అండ కోసం ఎదురుచూపులు

గుంటూరు, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ ఇంతగా భయపడలేదు. ఆయన అధికారంలో లేకపోయినా ఎప్పుడూ పైచేయి తనదే ఉండాలనే మనస్తత్వం. 2004 నుంచి 2014 వరకూ అధికారానికి దూరంగా ఉన్నా విపక్షాలతో కలసి వీధిపోరాటాలు చేయగలిగారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ పెట్టినా పెద్దగా భయపడలేదు. అప్పట్లో ఎందరో నేతలు పార్టీని వీడినా తన పని తాను చేసుకుపోయే చంద్రబాబు రెండేళ్ల నుంచి మాత్రం పార్టీ భవిష్యత్ పై భయపడుతున్నారు. నడి సముద్రంలో చిక్కుకుపోయిన వారికి ఏదో ఒక్క ఆసరా చిక్కినా ఒడ్డుకు చేరతారు. ఆ ఆసరా కోసం చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. కానీ రెండేళ్ల నుంచి ఎటువైపు నుంచి ఆసరా దొరకడం లేదు. ఇందుకు కారణం మూడు వైపుల నుంచి తనకు ఇబ్బంది కలిగించడమే. చంద్రబాబుకు ఎవరో ఒకరు అండ ఉండి తీరాలి. ఇప్పుడు ఎటు వైపు చూసినా మద్దతు దొరకడం లేదు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ చంద్రబాబును దగ్గరకు రానివ్వడం లేదు. తన రాజ్యసభ సభ్యులను పంపినా కూడా వారు కరుణ చూపించడం లేదు. బీజేపీ అండ కొంచెమైనా ఉన్నా చెలరేగిపోయేవారు. వచ్చే ఎన్నికల్లోనూ తమను ఆర్థికంగా ఇబ్బందులు పెడతారన్న భయం బీజేపీతో చంద్రబాబుకు పట్టుకుంది. బీజేపీ సహకారం కోసం ఆయన వెయిట్ చేస్తున్నారు. మరోవైపు పొరుగు రాష్ట్రం ముఖ్యమంత్రి కేసీఆర్ సయితం చంద్రబాబుపై గురిపెట్టారు. నీటి సమస్యలతో జగన్ కు, కేసీఆర్ కు మధ్య విభేదాలు తలెత్తినా ఆయనతో సఖ్యతకు చంద్రబాబు ప్రయత్నించలేని పరిస్థితి. ఎందుకంటే ఓటుకు నోటు కేసుతో పాటు తన పార్టీని కేసీఆర్ పూర్తిగా నిర్వీర్యం చేసేశారు. టీడీఎల్పీని విలీనం చేసుకున్నారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిని కూడా తమ గూటికి రప్పించుకున్నారు. చంద్రబాబుతో కయ్యమే తప్ప వియ్యం ఉండదన్నది కేసీఆర్ ఆలోచన. అందుకే ఇక్కడి నుంచి కూడా చంద్రబాబుకు సహకారం అందే అవకాశం లేదు. ఇక ఎటూ ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ రోజురోజుకూ స్ట్రాంగ్ అయిపోతుంది. పార్టీ నేతలపై అక్రమ కేసులు పెట్టడం, ఆర్థిక వనరులు దెబ్బతీస్తుండటంతో నేతలు కూడా భయపడపోతున్నారు. జగన్ ను ఎదుర్కొనేందుకు ఒంటరిపోరాటం చేయాల్సి వస్తుంది. తనకు సీపీఐ మినహా ఏ పక్షమూ కలసి వచ్చే అవకాశం లేదు. ఇలా చంద్రబాబు రాజకీయ జీవితంలో ఎన్నడూ లేని విషమ పరీక్షను ఎదుర్కొంటున్నారు.

# పార్టీని చక్కదిద్దేపనిలో అక్కా తమ్ముళ్లు ..!



గడచిన రెండు సంవత్సరాలుగా దాదాపు అనాథగా వదిలేసిన కాంగ్రెసును చక్కదిద్దే పనిని అగ్రనాయకత్వం చేపట్టింది. సోనియా అనారోగ్యం, రాహుల్ విముఖత, ప్రియాంక నిరాసక్తత ఇప్పటి వరకూ పార్టీని వేధించాయి. కాంగ్రెసు పార్టీని కొంతకాలంగా పట్టించుకునేవారు కరవు అయ్యారు. చాలావరకూ వ్యవహారాలు రాష్ట్ర నాయకత్వాల ఇష్టారాజ్యంగా కొనసాగాయి. ఢిల్లీలో పార్టీని పట్టుకుని వేలాడుతున్న వృద్ధ నాయకులు శాసిస్తూ వచ్చారు. అయితే తాజా పరిణామాలను బేరీజు వేస్తే రాహుల్, ప్రియాంకలు టీమ్ అప్ అయ్యారు. స్పీడు పెంచారు. పార్టీని క్లీన్ అప్ చేసి, ధిక్కరించే వారిపై వేటు వేసేందుకు సిద్ధమయ్యారు. దాంతో ఒక్కొక్కరుగా పెద్ద నాయకులు దారికి వస్తున్నారు. ఇంతవరకూ సోనియా గాంధీ తమకు అండగా నిలుస్తుందనుకుంటున్న నాయకులు వాస్తవాన్ని గ్రహిస్తున్నారు. రాహుల్, ప్రియాంకల నిర్ణయాలను గౌరవిస్తూ తమ అసమ్మతిని మనసులో దాచుకుంటున్నారు. పార్టీకి ఇదొక మంచి పరిణామంగానే కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు. పార్టీ వారసుడు, భవిష్యత్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఇటీవలి కాలంలో మళ్లీ స్పీడ్ పెంచారు. పార్టీ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నారు. 2019 ఓటమి తర్వాత తీవ్ర నిరాశానిస్పృహల్లో కూరుకుపోయి, తనంత తానుగా పార్టీ అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకున్నారు. అప్పట్నుంచి అడపాదడపా ట్విట్టర్ వేదికగా, లేదంటే ఆన్ లైన్ లో విమర్శలు కురిపిస్తున్నారు. ప్రతిపక్షనేత స్థాయిలో ఫోర్స్ కనిపించడం లేదు. ఆయా విమర్శలు, ఆరోపణలను బీజేపీ చాలా తేలికగా తీసుకుంటోంది. గతంలో రాహుల్ విమర్శలకు ప్రధాని, అమిత్ షా స్థాయిలో ప్రతిస్పందన కనిపించేది. కానీ గడచిన ఏడాది కాలంగా వారు పట్టించుకోవడం మానేశారు. పార్టీలోనూ ఆయనపట్ల నిరాసక్తత మొదలైంది. ప్రియాంక రావాలని చాలామంది రాష్ట్రస్థాయి నాయకులు ఆశించారు. అధ్యక్ష స్థానంలో బాధ్యతలు స్వీకరించేందుకు ఆమె సిద్ధం కాలేదు. సోనియా సైతం రాహుల్ కే పగ్గాలు ఇవ్వాలని భావించడం వల్ల కాంగ్రెసు నాయకుల డిమాండ్ ఫలించలేదు. మొత్తమ్మీద సోనియా, ప్రియాంక కలిసి రాహుల్ ను కన్విన్స్ చేసినట్లుగానే కనిపిస్తోంది. పార్టీ అంతర్గత విషయాలు, రాష్ట్రాల నాయకత్వంపై తాజాగా ఆయన సమీక్షలు నిర్వహిస్తున్నట్లు కాంగ్రెసు వర్గాలు చెబుతున్నాయి. కాంగ్రెసు పార్టీకి వదిలించుకోలేని బ్యాగేజీ వృద్ధ నాయకులు. వారికున్న అనుభవంతో సలహాలు, సూచనలకు పరిమితమైతే ఫర్వాలేదు. కానీ పదవులు పట్టుకుని వేలాడుతున్నారు. ఉన్న అరకొర పదవులూ తమకే కావాలంటున్నారు. అధికారంలో ఉన్న చోట్ల యువ నాయకులను ఎదగకుండా చేస్తున్నారు. లేని రాష్ట్రాల్లోనూ పార్టీ పదవులు వీడటం లేదు. ఈ పరిస్థితికి చెక్ పెట్టాలని సోనియా, రాహుల్, ప్రియాంకలు నిర్ణయించినట్లు తెలుస్తోంది. తెలంగాణ విషయంలో తీసుకున్న డేరింగ్ స్టెప్ అందుకొక ఉదాహరణ. విభజన తర్వాత అధికారాన్ని పువ్వుల్లో పెట్టి తెచ్చి ఇస్తామని గప్పాలు కొట్టిన నాయకులు కనీసం సొంత నియోజకవర్గాల్లో నెగ్గలేకపోతున్నారు. పార్టీ పూర్తిగా నిర్వీర్యమైపోయింది. ఈ నేపథ్యంలోనే పార్టీకి కొత్తవాడైనప్పటికీ రేవంత్ కు అధ్యక్ష స్థానం అప్పగించేశారు. తిరుగుబాటు చేస్తామంటూ పెద్ద నాయకులు హెచ్చరించినా ఖాతరు చేయలేదు. అసమ్మతి, ఆందోళన చేస్తే వేటు వేస్తామంటూ హెచ్చరించారు. పరిస్థితులు వాటంతటవే సద్దుమణిగిపోయాయి. అలాగే పంజాబ్ లో ముఖ్యమంత్రి అమరీందర్ బలమైన నాయకుడు. నవజోత్ సింగ్ సిద్ధూ యువతలో ఆదరణ ఉన్న నేత. 80 వ పడిలో ఉన్న అమరీందర్ కు సిద్ధూ అంటే పడదు. దాంతో ఆయనను పార్టీ నుంచి వెళ్లిపోయే పరిస్తితులు కల్పించారు. రాహుల్, ప్రియాంకలు జోక్యం చేసుకుని పీసీసీ పీఠం పై సిద్ధూని కూర్చోబెట్టారు. ముఖ్యమంత్రి దిగిరాకతప్పలేదు. రాజస్థాన్, కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి ప్రాంతాల్లోనూ నెలకొని ఉన్న సమస్యలపై దృష్టి పెడుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెసుకు ఒక బలహీనత వెంటాడుతోంది. సొంతంగా కేంద్రంలో అధికారంలోకి రావడం అసాధ్యం. ప్రాంతీయపార్టీలపై ఆధారపడాల్సిందే. అదే విధంగా ప్రాంతీయ పార్టీలకూ, వామపక్షాలకు కూడా బలహీనత ఉంది. కేంద్రంలో బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే తమ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలకు కష్టాలు తప్పవు. వాటిని రాజకీయంగా ఆక్రమించేందుకు మోడీ, షాల ద్వయం చేయాల్సినదంతా చేస్తారు. ప్రాంతీయ నాయకులు అవినీతి, బంధుప్రీతి కారణంగా అనేక రకాల కేసులు ఎదుర్కొంటున్నారు. తాము సురక్షితంగా బయటపడాలంటే కాంగ్రెసు వంటి మధ్యేవాద పార్టీ ఉండాలని వారు బలంగా కోరుకుంటున్నారు. కాంగ్రెసు లేకుండా సొంతంగా ప్రాంతీయ పార్టీలు కూటమి కట్టే అవకాశం, అధికారం లోకి వచ్చే చాన్సులు లేవు. అందువల్లనే హస్తం పార్టీతో వారందరికీ అవసరం ఏర్పడింది. దాంతో కాంగ్రెసు నాయకత్వానిదే పైచేయిగా మారింది. ముందుగా ఫ్రంట్ ల తంటాలను పక్కనపెట్టి ఇంటిని చక్కదిద్దుకొంటోంది. అవసరం ప్రాంతీయ నేతలకు ఎక్కువ ఉంది. వారే వచ్చి తమతో చేయి కలుపుతారనే దీమా కాంగ్రెసులో వ్యక్తమవుతోంది.

# రఘురాముడి ట్రాప్ లో జగన్..!

ఏలూరు, జూలై 27, :హీరో ఒకరు ఎలా అవుతారు. బలవంతుడి మీద యుద్ధం చేసి విజయం సాధిస్తే హీరో అయిపోతారు. సరిగ్గా పన్నెండేళ్ళ క్రితం జగన్ అనే యువ ఎంపీ సోనియా గాంధీ అనే మేరునగాన్ని ఢీ కొట్టి ఉమ్మడి ఏపీలో హీరోగా మారిపోయాడు. ఇపుడు అదే ప్రాక్టీస్ ని రెబెల్ ఎంపీ రఘురామకృష్ణరాజు చేస్తున్నారు. నాడు సోనియా గాంధీ తన అహంకారంతో జగన్ కి బ్రహ్మాండమైన అవకాశం ఇస్తే నేడు జగన్ రఘురామకృష్ణరాజుకు కూడా అదే వరాన్ని ప్రసాదించారన్న మాట. తాజాగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ పిటిషన్ మీద చర్య అంటే దానికి ఒక ప్రక్రియ ఉంటుందని, రెండు వైపులా వాదనలు వినాలని మీడియా ఎదుట ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. అంటే ఎంపీ అనర్హత అంటూ ఒక పిటిషన్ ఇచ్చేసి అర్జంటుగా వేటేసేయండి అంటే అసలు కుదిరే వ్యవహారం కాదని ఓం బిర్లా తేల్చి చెప్పేసారు అన్న మాట. సభలో నిరసన తెలిపే హక్కు ఎవరికైనా ఉందంటూ స్పీకర్ అనడం బట్టి చూస్తే వైసీపీ ఎంపీలు సభను స్టాల్ చేస్తామనడాన్ని లైట్ గానే తీసుకున్నారు అనిపిస్తుంది. జగన్ తో విభేదించిన మొదట్లో ఎపుడో ఒకపుడు ఒకటి రెండు మాటలు అంటూ ఉండే రఘురామకృష్ణరాజు అనర్హత స్థాయికి తెచ్చిన ఘనత అచ్చంగా జగన్ దే అని చెప్పాలి. ఆయన్ని పట్టించుకుంటే దగ్గరకు తీయాలి. వదిలేస్తే పూర్తిగా మరచిపోవాలి. ఇక జగన్ చేతిలో ఉన్న ఆయుధం ఏంటి అంటే ఒక్క దెబ్బకు సస్పెండ్ చేయడం. ఆ పని చేస్తే రఘురామకృష్ణరాజు ఎంపీగా కొనసాగుతారు అన్న బాధతో స్పీకర్ మీదకు దాన్ని నెట్టారు. అక్కడ యాక్షన్ లేక రఘురామకృష్ణరాజు రియాక్షన్ చూసిన మీదట ఓడిందెవరో వైసీపీ పెద్దలకు ఈపాటికే అర్ధం కావాలిగా. ఏపీలో అసలైన ప్రతిపక్షం అంటే రఘురామకృష్ణరాజు అనే చెప్పాలేమో. ఆయన ఇమేజ్ రఘురామకృష్ణరాజును ఇంతటి అవమానం అలా పెరిగిపోయింది. జగన్ కి ఈక్వల్ గా ఆయన ఎదిగిపోయారు. అత్యంత ప్రజాదరణ కలిగిన జగన్ ఎక్కడ, ఆయన టికెట్ ఇస్తే గెలిచిన రఘురామకృష్ణరాజు ఎక్కడ. కానీ తన పక్కనే రాజుకు చోటు అంటూ జగనే సీటు ఇచ్చారు. ఇక ఏపీ రాజకీయాల్లో రఘురాముడు పొలిటికల్ గా బాగా ఫోకస్ అవుతున్నారు. ఆయన్ని అంతలా ఎదిగేలా చేసిన జగన్ కి మనసులో అయినా థాంక్స్ చెప్పుకుంటాడేమో. ఏది ఏమైనా రఘురామకృష్ణరాజు వేసిన ట్రాప్ లో జగన్ ఇరుక్కుని ఇపుడూ ఎటూ వెళ్ళలేక చిక్కుపడిపోయారుగా అన్నదే రాజకీయం తెలిసిన వారంతా అనే మాట.

# మోదీతో మమత భేటీ

(మిదటి పేజీ తరువాయి)

ఎన్నికలకు ముందు, తర్వాత కూడా రాజకీయ హింస నెలకొంది. తమ పార్టీవారిని అధికార పార్టీ లక్ష్యంగా చేసుకుని దాడులు కొనసాగించిందని బీజేపీ ఆరోపించింది. దీనిపై రగడ కొనసాగుతుండగానే పెగాసస్ ఉదంతం తెరపైకొచ్చింది. దీంతో తృణమూల్ సర్కారు దీనిపై విచారణకు కూడా ఆదేశించింది. ఈ తరుణంలో దీదీ ప్రధాని మోదీని కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. మమత బుధవారం సాయంత్రం 4 గంటలకు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీని కలుసుకోనున్నారు.

# శ్రీశైలం డ్యామ్‌లో భారీగా లీకవుతున్న క్రస్ట్ గేట్లు

కర్నూలు: శ్రీశైలం డ్యామ్‌లో భారీగా క్రస్ట్ గేట్లు లీకవుతున్నాయి. గేట్ల రబ్బర్ సీళ్ల మరమ్మతులో అధికారులు అలసత్వం వహించారు. గేట్ల ద్వారా లీకేజ్ అవుతూ దిగువకు వరదనీరు విడుదలవుతుంది. క్రస్ట్ గేట్ల నుంచి లీకేజి అవుతున్న అధికారులు వరదనీటిని పట్టించుకోవడం లేదు.



# ఆగని పెగాసెస్ ప్రకంపనలు

న్యూఢిల్లీ, జూలై 27, :పుగాసస్' నిఘా వ్యవహారం దేశ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తోంది. పార్లమెంట్ సమావేశాల్లో ప్రతిపక్ష సభ్యులు ఈ అంశంపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్నారు. మోడీ సర్కార్ అక్రమ నిఘా కార్యకలాపాలకు పాల్పడుతోందని వారు ఆరోపిస్తున్నారు. మనదేశంలోని ప్రతిపక్ష నాయకులు, జర్నలిస్టులు, హక్కుల కార్యకర్తలపై నిఘా కార్యకలాపాలకు సంబంధించి కొద్ది రోజుల క్రితం పరిశోధనాత్మక వార్తా కథనాలు వెలువడ్డాయి. ఈ వ్యవహారంపై పార్లమెంట్ కమిటీ నేతృత్వంలో విచారణ జరగాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. నిఘాకు సంబంధించి చట్టాలు, నియమ నిబంధనలపై న్యాయ నిపుణులు ఏమంటున్నారో తెలుసుకుందాం..షరతులు వర్తిస్తాయిప్రభుత్వ నిఘా గురించి 'ఐటీ చట్టం-2000'లో సెక్షన్ 69లో కొన్ని విషయాలున్నాయి. ఇది పూర్తిగా ఎలక్ట్రానిక్ నిఘా వ్యవహారాలకు సంబంధించినది. అంటే కంప్యూటర్ ద్వారా వెళ్లే ఏ సమాచారాన్నైనా హ్యాకింగ్ లేదా ట్యాపింగ్ చేయటం. భారత దేశ సార్వభౌమత్వం, సమగ్రతలను కాపాడుకోవటం కోసం, దేశ భద్రతా ప్రయోజనాలు కాపాడుకోవటం కోసం, విదేశీ సంబంధాలు, శాంతి భద్రతల కోసం, తీవ్రమైన నేర విచారణ కోసం ప్రభుత్వాలు చట్టపరిధిలో నిఘాను చేపట్టవచ్చునని సెక్షన్ 69 చెబుతోంది. అయితే పెగానస్ లాంటి నిఘా వ్యవహారం పూర్తిగా చట్ట విరుద్ధమని న్యాయవాది, ఇంటర్నెట్ ఫ్రీడం ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ గుప్తా చెబుతున్నారు. అక్రమ పద్ధతుల్లో, ఆమోదయోగ్యం కాని విధానాలతో పెగాసస్ ద్వారా కేంద్రం నిఘా కార్యకలాపాలకు దిగిందని ఆయన అన్నారు. ఐటీ చట్టంలోని సెక్షన్-66 ప్రకారం అది నేరమేనని చెప్పారు. పౌరుల వ్యక్తిగత స్మార్ట్‌ఫోన్, పర్సనల్ కంప్యూటర్, ట్యాబ్...మొదలైనవాటిలో వైరస్ లేదా బగ్ లేదా స్పైవేర్‌ను ప్రవేశపెట్టి సమాచారాన్ని సేకరించటం నేరమని సెక్షన్-66 చెబుతోందన్నారుచట్టపరిధిలో నిఘాను చేపట్టవచ్చునని 'ద ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్, 1885'లోని సెక్షన్ 5(2) స్పష్టంచేస్తోంది. అయితే నిఘా కార్యకలాపాల్ని ప్రభుత్వం ఎలా చేపట్టాలన్నది టెలిగ్రాఫ్ రూల్స్, 1951లోని రూల్ 419ఏ చెబుతోంది. పౌర సంఘాలు వర్సెస్ కేంద్రానికి సంబంధించి 1996నాటి కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ద్వారా టెలిగ్రాఫ్ రూల్స్‌లో నిబంధన 419ఏను చేర్చారు. టెలిఫోన్ సంభాషణలు ట్యాపింగ్ చేయటమన్నది పౌరుల గోప్యతా హక్కుకు కిందకు వస్తుందని ఆ కేసులో సుప్రీంకోర్టు స్పష్టంగా చెప్పింది. ఏదైనా ఫోన్‌ను ట్యాపింగ్ (నిఘా) చేయాలంటే.. కేంద్రం లేదా రాష్ట్రంలో హోంశాఖ కార్యదర్శి ఆదేశాలుండాలి..అని రూల్ 419ఏ చెబుతోంది.పుట్టస్వామి వర్సెస్ కేంద్రం 2017నాటి కేసులో సుప్రీంకోర్టు మరింత వివరణ ఇచ్చింది. ప్రభుత్వం చేపట్టే నిఘా చట్టపరంగా చెల్లుబాటు అయ్యేవిధంగా ఉండాలని సుప్రీం చెప్పింది. నిఘా కోసం ఎంచుకునే మార్గాలు, పద్ధతులు సరైనవని తేలాలి. నిబంధనలు పాటిస్తున్నామా? లేదా? అన్నది చెక్ చేసుకోవాలని సుప్రీం సూచించింది.



# మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి చిరస్మరణీయుడు: టీడీపీ లిరంగస్వామినాయుడు

గోనెగండ్ల జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: మాజీ మంత్రి వర్యులు స్వర్గీయ.బీవీ.మోహన్ రెడ్డి గారు రాష్ట్ర స్థాయిలో ప్రజల గుండెల్లో చిరస్మరనీయుడుగా నిలిచారని తెలుగు యువత మండల అధ్యక్షుడు రంగస్వామినాయుడు అన్నారు.స్వర్గీయ మాజీ మంత్రి వర్యులు బీవీ మోహన్ రెడ్డి గారు నటసర్వ భౌమ నందమూరి తారకరామారావు గారి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉండేవారన్నారు.వారి కుటుంబానికి విధేయుడుగా ఉంటూ ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరి ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి 5 పర్యలుగా ఎమ్మెలేగా గెలుపొంది రవాణా శాఖ మంత్రిగా,మున్సిపల్ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి ప్రజా శ్రేయస్సు కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారు.తను మంత్రిగా ఉన్న సామాన్యుడిగా ప్రజల్లో ఉండటం,ప్రతీ కార్యకర్తలను నేరుగా కలుసుకునే తత్వం అతడిది అన్నారు.ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మంత్రాలయం,కోసిగి, పెద్దకడుబూర్, నందవరం, ఎమ్మిగనూరులో తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను వేసుకొని ఒక అభివృద్ధి చెందినా నియోజకవర్గంగా రాష్ట్ర స్థాయిలో ఎమ్మిగనూరుకు ప్రత్యేక గుర్తింపు తెచ్చినా మహనీయుడు బివి మోహన్ రెడ్డి గారు.ఇప్పటికి బివి మోహన్ రెడ్డి గారు చేసిన అభివృద్ధి కార్యక్రమాలే ప్రజలు ఇంకా గుర్తుపెట్టుకొన్నారన్నారు.ఎమ్మిగనూరు మంత్రాలయం నియోజకవర్గంలో అత్యంత ప్రజల ఆదరణ పొందినా వ్యక్తిగా చరిత్ర పుటల్లో నిలిచారన్నారు.ఆయన చేసినా అభివృద్ధి కార్యక్రమాలే నేడు ఎమ్మిగనూరు అంటే బివి బివి అంటే ఎమ్మిగనూరు అనేలా గుర్తింపు తెచ్చుకున్న ఘనత బీవీ మోహన్ రెడ్డి గారిది అన్నారు.ఇప్పుడు తండ్రికి తగ్గ తనయుడిగా



రాజకీయాల్లోకి అడుగు పెట్టి మొదటి సారి పోటీ చేసినా వెంటనే గెలిచిన చరిత్ర డాక్టర్ బివి జయనాగేశ్వర రెడ్డి గారిది అన్నారు.తండ్రికి తగ్గ తనయుడిగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల గుండెల్లో నిలిచి పోయే పనులు చేశారన్నారు.నేడు ఆయన 9వ వర్ధంతి సందర్భంగా తెలుగు యువత ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పిస్తున్నాం



## నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదు: పర్చూరు ఇంచార్జ్ రావి

మార్టూరు, ప్రజాపాలన ప్రతినిధి : పర్చూరు నియోజవర్గం మార్టూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం బిల్డింగును ఆకస్మిక తనిఖీ చేసిన పర్చూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రావి రామనాథం బాబు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా, ప్రజలకు ఉపయోగపడే విధంగా సచివాలయాలు ముఖ్యమంత్రి శ్రీ జగన్ మోహన్ రెడ్డి సంకల్పించిన ఆశయాలతో నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఈదా వెంకట్ రెడ్డి, సర్పంచ్ బూక్యు సునీతరాజునాయక్, ఉప సర్పంచ్ కాకోలు రామారావు, కాకోలు వెంకటేశ్వర్లు, మార్టూరు వైఎస్ఆర్ సీపీ జెడ్పిటిసి అభ్యర్థి కుమారుడు గర్నెపూడి రవిచంద్ర ( సన్నీ) బాపట్ల పార్లమెంటు వైఎస్ఆర్సీపీ ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు గడ్డంమస్తాన్ వలి, గన్నవరం బుడే, మండల వై. ఎస్. ఆర్. సి. పి. ఎస్సి సెల్ అధ్యక్షులు అట్లూరి సుకుందరావు, కారుచోల సులొమన్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ నుండి అక్రమంగా తరలిస్తున్న 200 మద్యం సీసాలు.. ముగ్గురు వ్యక్తులను చాకచక్యంగా పట్టుకున్న చిల్లకల్లు పోలీసులు

జగ్గయ్యపేటజులై 27, ప్రజాపాలన ప్రతినిధి: కృష్ణాజిల్లా ఎస్పీ శ్రీ సిద్ధార్థ కౌశల్ ఆదేశాలు మేరకు, నందిగామ డిఎస్పి నాగేశ్వరరెడ్డి పర్యవేక్షణలో, జగ్గయ్యపేట సీఐ చంద్ర శేఖర్ ఆధ్వర్యంలో, చిల్లకల్లు ఎస్సై దుర్గా ప్రసాద్ కి అందిన రహస్య సమాచారం మేరకు సిబ్బందితో కలి సి తెలంగాణ రాష్ట్రం నుండి ఆంధ్రాకి అక్రమంగా తర లిస్తున్న మద్యం బాటిళ్లను అనుమంచిపల్లి గ్రామ శి వారు నందు ఆకస్మికముగా వాహనములు తనిఖీ చే సి అక్రమంగా మధ్యం బాటిల్స్ ను రవాణా చేయు చున్న పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్ల పాడు గ్రా మానికి చెందిన జాన్



బాషా,. సయ్యద్ నాగులు మి రా,సయ్యద్ మైసూరు అను వారిని అరెస్ట్ చేసి వారి నుంచి %=o%. 24,000/ – విలువ చేసే 200 మద్యం బా టిల్స్ ను మరియు రవాణాకు ఉపయోగించిన ఒక స్కూటి ను పోలీసులు స్వాదీన పరుచుకొనడమైనధి ,నిందితులని అదుపులోకి తీసుకొని వారిపై కేసున మోదు చేసి రిమాండు నిమిత్తం కోర్టుకు పంపుతున్నా మని విలేకరుల సమావేశంలో. దుర్గా ప్రసాద్ తెలి పారు.

## ఐలపొగుకు ఉత్తమ విద్యా సేవా పురస్కారం

జి.కొండూరు,ప్రజాపాలన ప్రతినిధి : కృష్ణా జిల్లా జి.కొండూరు మండలం కట్టుబడిపాలెం ఉన్నత పాఠశాల లో ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న ఐలపొగు రామయ్య మాస్టర్ కు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ సాయి 2021 ఉత్తమ విద్యా సేవా పురస్కారం అవార్డు లభించింది .ఆల్ ది బెస్ట్ ఆర్ట్స్ అకాడమీ వారి 16వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురుపౌర్ణమి ఈనెల 25 వ తేదీన గురు పౌర్ణమి సందర్భంగా రామయ్య మాస్టర్ ను హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో తెలంగాణ మానవ హక్కుల చైర్మన్ జస్టిస్ చంద్రయ్య ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం తో పాటు నైతిక విలువలు కలిగిన రామయ్యను విద్యా పురస్కారానికి ఎంపిక చేయడం పట్ల విద్యార్థులు ఉపాధ్యాయులు హర్షం వెలిబుచ్చారు



.గత 20 సంవత్సరాలుగా రామయ్య మాస్టారు సామాజిక దృక్పథంతో ప్రజలకు పలు విషయాలపై అవగాహన కల్పించారు .అలాగే ఢిల్లీలో మహాత్మ జ్యోతిరావు పూలే జాతీయ అవార్డును కూడా అందుకున్నారు .ఈ సందర్భంగా అవార్డు గ్రహీత రామయ్య మాట్లాడుతూ తనకు ఎంతో బాధ్యత పెరిగిందని,అవార్డు కు ఎంపిక చేసిన నిర్వహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు ఇ.ఎస్ సూర్యనారాయణ మాస్టర్,ఉపాధ్యక్షుడు సుర్యతేజ మాస్టార్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న కూతురి పై తండ్రి లైంగిక వేధింపులు




ఆలమూరు, ప్రజాపాలన ప్రతినిధి : మండలంలోని చొప్పెల్ల గ్రామానికి చెందిన విత్తనాల ప్రసాద్ అనే వ్యక్తి ఐదవ తరగతి చదువతున్న 11యేళ్ల కన్న కూతురి పై గత కొన్ని రోజులుగా కోరిక తీర్చాలని అసభ్యకరంగా ప్రవర్తిస్తున్నాడు. దీనిపై బాలిక నానమ్మ సత్యవతి చెప్పడంతో నానమ్మ ఆలమూరు పోలీస్ స్టేషన్లలో పిర్యాదు చేయగా ఆలమూరు ఎస్ ఐ శివ ప్రసాద్ పై అధికారులకు తెలపగా కాకినాడ దిశ డీఎస్పీ సుంకర మురళీ మోహన్ సంఘటన స్థలానికి వచ్చి కేసును దర్యాప్తు చేస్తున్నారు. మండపేట రూరల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ పి. శివగణేశ్, ఎస్ఐ ఎస్.శివప్రసాద్ వారితో ఉన్నారు పాల్గొన్నారు.

## దిశ యాప్‌పై అవగాహన కార్యక్రమం

ఏలూరు, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి; పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ ఐపీఎస్ ఏలూరు డీఎస్పీ డాక్టరు దిలిప్ కిరణ్ గారి యొక్క ఆదేశాలపై ఏలూరు 1 టౌన్ ఇన్స్పెక్టర్ వై బాల రాజాజీ గారి ఆధ్వర్యములో ఎస్ఐ వీర్రాజు గారు మరియు



మహిళా సిబ్బంది తో ఈ రోజు అనగా 27.07.2021 తేది నాడు ఏలూరు 1 టౌన్ ప్రాంతాలలో ఉన్న మహిళలకు అభయ హస్తం దిశ యాప్ గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి అన్ని ప్రాంతాల్లో నివాసం ఉంటున్న మహిళలు బాలికలు యొక్క ఆండ్రాయిడ్ ఫోన్ లో దిశ యాప్ ను డౌన్లోడ్ చేసే కార్యక్రమాన్ని నిర్వహించి వారిచే వారి యొక్క ఫోన్ లో డౌన్లోడ్ చేయించారు. ఈ సందర్భంగా ఏలూరు 1 టౌన్ ఎస్ఐ వీర్రాజు గారు మాట్లాడుతూ ఆపద సమయాలలో దిశ యాప్ వలన ఎంతో ఉపయోగం ఉంటుందని, మహిళలు బాలికలకు యొక్క ఫోన్లో దిశ యాప్ ఉంటే మీ ప్రక్కన పోలీస్ లు ఉన్నారు అనే భరోసా కలుగుతుందని ఏదైనా ఆపద సమయంలో దిశా యాప్ లో ఉన్న ఎస్ఓఎస్ బటన్ నొక్కి 08 నిమిషాలలో పోలీసు వారు యొక్క సహాయం బాధితులకు అందుతుందని తెలియజేసి ఆపద సమయంలో ఉన్న ఎడల డయల్ 100 కు గాని 112 కీ గాని ఫోన్ చేసిన ఐదు నిమిషాలలో పోలీసు వారి యొక్క సహాయం పొందగలుగుతారు అని తెలియజేశారు.

## దిశాయాప్ పై అవగాహన కల్పించిన ఎస్సై యేసోబు



చందర్లపాడుజులై 27, ప్రజాపాలన ప్రతినిధి, : గ్రామంలో దిశా అప్ పై స్థానిక ఎస్సై యేసోబు మరియు సిబ్బందితో గ్రామ ప్రజలకి అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్లెక్సీతో ర్యాలీ చేపట్టారు. ఈ కా ర్యక్రమానుద్దేశించి యేసోబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిశా అప్ నిగురించి ప్రతిఒక్కరు తెలుసు కోవాలని ఏమహిళకైనా అన్యాయం జరిగితేతక్షణమే స్పందించి సమాచారం అందించాలని మహిళలు వా రినివారే రక్షించుకోవాలన్నారు. చట్టాలపై అవగాహన కల్గిఉండాలన్నారు. ఈ విధంగా ప్రజలను చైతన్యం చే సేవారిలో యేసోబు ముందుంటారనటంలో సందేహం లేదు. ఈకార్యక్రమంలో గ్రామప్రజలు, పోలీసులు,నాయకులు తదితరులు పా ల్గొన్నారు.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

# స్నేహ మ్యూచువలీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111

Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

బుధవారం 28, జులై 2021

# పాపమా? ప్రకృతి శాపమా?

చినుకు తడి కోసం నేల నోరు విప్పార్చుకొని ఎదురుచూస్తున్న సమయంలో, వాన కాస్తా వరదై వస్తే? మీద పడ్డ కొండచరియలతో, ముంచెత్తిన జలవిలయంతో... తాగేందుకు గుక్కెడు నీళ్ళు, ఉండేందుకు గజం జాగా లేని జనం కన్నీటి వరదలో కొట్టుకుపోతుంటే? అది ప్రకృతి శాపమా? ఏళ్ళ తరబడి మనిషి చేస్తున్న పాపానికి ప్రతిరూపమా? మహారాష్ట్రలో కొద్దిరోజులుగా భయపెడుతున్న వరదలు చూస్తుంటే ఎన్నెన్నో ప్రశ్నలు. వాటి జవాబుల్లో వాస్తవాలు వెక్కిరిస్తున్నాయి. ఒక్క మహారాష్ట్రలోనే కాదు... మధ్యప్రదేశ్, కర్ణాటక, గోవా, అలాగే తెలంగాణలో కొన్ని ప్రాంతాలలో ప్రజల కన్నీరు వరదలవుతోంది. కళ్ళు తెరిచి చూడాల్సిన మరో నిజాన్ని మళ్ళీ గుర్తుచేస్తోంది. కొద్ది రోజుల క్రితం నైరుతి రుతుపవనాలు దేశమంతటా పూర్తిగా విస్తరించడంలో, ఉత్తరాదిన అనేకచోట్ల వానలు పడడంలో ఆలస్యమైందని అనుకున్నాం. వడగాడ్పుల తర్వాత తీరా ఇప్పుడు కనివిని ఎరుగని వానలు, వరదలు కష్టాలలోకి నెట్టాయి. వాతావరణ రీత్యా తీవ్ర అనుభవాలు ఎదురయ్యాయి. ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్‌లలో ఆగకుండా వర్షాలు కురిశాయి. హిమాచల్‌లో మెరుపులా వరద మీద పడింది. రుతుపవనాలు ఆలస్యమైన దేశరాజధానిలో ఉన్నట్టుండి, దడదడా ఆకాశానికి చిల్లుపడినంత వర్షం! తడిసి ముద్దయి, జనజీవనం అతలాకుతలమైన ముంబయ్‌లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయంటూ ఆరెంజ్ ఎలర్ట్! ఇక, పడమటి కనుమల్లోని పర్యాటక కేంద్రం మహాబలేశ్వర్‌లో చరిత్రలో ఎన్నడూ లేనంతగా ఇరవైనాలుగు గంటల్లో 60 సెంటీ మీటర్ల కుంభవృష్టి! మహారాష్ట్రలో రాయగఢ్ జిల్లాలో ఎడతెగని వర్షం వల్ల కొండచరియలు విరిగి పడి, 35 మందికి పైగా దుర్మరణం! కొల్హాపూర్, సతారా, సాంగ్లీ, చిప్లున్, రాయగఢ్, రత్నగిరి ప్రాంతాల్లో వరద బీభత్సంతో ఆ రాష్ట్రంలో 890 గ్రామాలు దెబ్బతిన్నాయి. కొల్హాపూర్ వద్ద పంచగంగ నది గడచిన 2019 నాటి వరదల కన్నా మించి పోటెత్తుతోంది. కొల్హాపూర్ మొత్తం వారం రోజులకు పైగా నీటిలోనే గడిపిన ఆనాటి కన్నా నేటి పరిస్థితి దారుణంగా ఉంది. అధికారిక లెక్కల ప్రకారం మహారాష్ట్రలో లక్షా 35 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 112 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో వంద మంది జాడ తెలియడం లేదు. మూడున్నరవేల దాకా గొడ్డూ గోదా మరణించాయి. జాతీయ, రాష్ట్ర ప్రకృతి వైపరీత్య సహాయక బృందాలతో పాటు సైన్యం, నౌకాదళం రంగంలోకి దిగాల్సి వచ్చిందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. 'అయితే అతివృష్టి.. లేకపోతే అనావృష్టి', వరద ముంపులు మనకూ, మన దేశానికీ కొత్త కావు. భారీ వర్షాలొస్తే ముంబయ్, చెన్నై, హైదరాబాద్ లాంటి నగరాల్లో అనేక ప్రాంతాలు ముంపునకు గురి కావడం ఇప్పుడు తరచూ ఓ ఆనవాయితీ. ప్రణాళికంటూ లేని పట్టణీకరణ, డ్రైనేజీ వ్యవస్థలో లోపాలు, వాటికి తోడు నియంత్రణ లేని నిర్మాణాలు, చెరువుల కబ్జా, చెట్ల నరికివేత లాంటి అనేకం మహానగరాల ముంపు లాంటి విపరిణామాలకు కారణం. కానీ, రుతుపవనాలు క్రమం తప్పడం మొదలు ఉష్ణోగ్రతల్లో మార్పుల లాంటివి మాత్రం మన పాపానికి సరికొత్త ప్రతీకలు. వాటికి కారణమైన బాధ్యత లేని పారిశ్రామికీకరణ, జల వాయు కాలుష్యం, కర్బన ఉద్గారాలు వగైరా మన స్వయంకృతాలే! ఆ పర్యవసానమే ఇప్పుడు చూస్తున్న వాతావరణ సంక్షోభాలు. ఆ మాటకొస్తే, మనదేశంలోనే కాదు... ఈ జూలైలో ప్రపంచమంతటా ఎన్నో ప్రకృతి విలయాలు చూశాం. యూరప్‌లో వరదలొచ్చాయి. ఎన్నో పట్నాలు మునిగిపోయాయి. ఒక్క జర్మనీ లోనే 180 మంది చనిపోయారు. బెల్జియమ్, నెదర్లాండ్స్ సహా పలు దేశాల్లో వందలమంది జాడ తెలియకుండా పోయారు. శీతల వాతావరణానికి పేరుపడ్డ వాయవ్య అమెరికాలో ఎండలు మండి పోయాయి. కెనడాలో కార్చిచ్చు రేగింది. మాస్కోలో జూన్ నెల ఉష్ణోగ్రతలు గత 142 ఏళ్ళ చరిత్రలో ఎన్నడూ లేనంత స్థాయికి చేరాయి. పాకిస్తాన్‌లోని జకోబాబాద్‌లో 52 డిగ్రీల ఉష్ణోగ్రతతో చెమటలు ధార కట్టాయి. చైనాలో గత వెయ్యేళ్ళలో లేనంత వాన, వరదలు వచ్చిపడ్డాయి. ఒకప్పుడు పర్యావరణ రీత్యా ప్రమాదం పొంచి ఉందనేవాళ్ళం. కానీ, ఇప్పటికే మనం పెను ప్రమాదంలో పడ్డామని ఈ తాజా సంఘటనలన్నీ చాచికొట్టి మరీ చెబుతున్నాయి. ఒక్కమాటలో భూతాపోన్నతి, పర్యావరణంలో పెనుమార్పులు ఇప్పుడు సిద్ధాంతాలు కాదు... కళ్ళెదుటి కఠోర సత్యాలు! దాదాపు 135 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో ఈ ఏడాది తొలి ఏడు నెలల్లోనే రెండు పెద్ద తుపానులు (తాక్టే, యాస్), హిమాలయాల్లో ఫుట్‌బాల్ మైదానాలంత భారీ మంచుదిబ్బలు విరిగివడడం, వడగాడ్పులు, ప్రాణాలు తీసే వరదలు చూశాం. ఇవన్నీ వాతావరణంలోని విపరీత మార్పులేన్నే సూచిస్తున్నాయి. భూతాపోన్నతి వల్ల హిమాలయాల్లోని దాదాపు 10 వేల హిమానీ నదాలు ప్రతి పదేళ్ళకూ వంద నుంచి 200 అడుగుల వంతున కరిగిపోతున్నాయి. అలాగే, మన దేశంలో సగటు ఉష్ణోగ్రత కూడా 0.7 డిగ్రీల సెల్సియస్ పెరిగింది. 20వ శతాబ్దం ప్రారంభానికీ, 2018 నాటికీ మధ్యలోనే ఈ ఉష్ణతాపం జరిగింది. మరో ఎనభై ఏళ్ళలో 2100 నాటికి మరో 4.4 డిగ్రీలు పెరుగుతుందని సర్కారు వారే చెబుతున్న మాట. ఈ నవంబర్ 1న బ్రిటన్‌లోని గ్లాస్గోలో కీలకమైన ఐక్యరాజ్యసమితి వాతావరణ చర్చలు మొదలవనున్న నేపథ్యంలో ఇవన్నీ మనతో పాటు, మానవాళి మొత్తానికీ ప్రమాదఘంటికలు. ఈ పెను వాతావరణ సంక్షోభాన్ని పరిష్కరించడానికి సత్వర, తక్షణ చర్యలు అవసరమంటున్న మేలుకొలుపులు. నిద్ర లేవాల్సింది మనమే!

# 1969 - బ్యాంకుల జాతీయీకరణ

అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో అత్యంత సన్నిహితంగా కలిసిపోయిన భారత బడా బూర్జువా వర్గం అంతవరకూ అమలు జరిగిన వ్యూహాన్ని కాస్తా మధ్యలోనే విడిచిపెట్టింది. నయా ఉదారవాద విధానాలను బలపరిచేవారి గొంతుక పెరిగింది. జాతీయ బ్యాంకులను ప్రైవేటీకరించాలన్న డిమాండు ముందుకొచ్చింది. అమెరికన్ సామ్రాజ్యవాదం తన దూతలు నారీ సమ్మర్స్, టిమ్ గీత్‌నర్ వంటి వారి ద్వారా ఒత్తిడి పెంచింది. దానిని స్థానికంగా బలపరిచిన వారు జాతీయ బ్యాంకులు లాభసాటిగా నడవడం లేదన్న వాదనను ముందుకు తెచ్చారు. అసలు ఈ వాదనే పూర్తిగా అసమంజసమైనది. బ్యాంకులు లాభాల కోసం కాకుండా దేశ ప్రయోజనాల కోసం పని చేయాలన్న లక్ష్యంతో వాటిని జాతీయం చేశారన్న వాస్తవాన్ని ఈ వాదన పూర్తిగా విస్మరించింది. దేశంలోని 14 ప్రధాన బ్యాంకులను 1969 జులై 17న ప్రభుత్వం జాతీయం చేసింది. 52 సంవత్సరాల తర్వాత ఆనాడు జాతీయం చేయబడిన బ్యాంకులను తిరిగి ప్రైవేటీకరించాలన్న చర్చ కొంత నడుస్తోంది. దాంతో అసలా బ్యాంకులను అప్పుడు ఎందుకు జాతీయం చేశారన్న ప్రశ్న తలెత్తుతుంది. బ్యాంకులను జాతీయం చేయడం వలన వచ్చే ప్రయోజనాలేమిటో వివరించడం ద్వారా ఆ ప్రశ్నకు సమాధానం చెప్పడం జరుగుతోంది. అది సరైన సమాధానమే గాక సముచితమైనది కూడా. ఐతే ఆనాడు బ్యాంకులను జాతీయం చేయడం వెనుక దాగివున్న లక్ష్యం ఏమిటన్నది ఇప్పుడు గమనంలో ఉంచుకోవలసిన విషయం. ఆ లక్ష్యాన్ని విస్మరిస్తే ఇప్పుడు ప్రైవేటీకరించాలన్న వాదనను సమర్థవంతంగా తిప్పికొట్టలేము. ఆ రోజుల్లో బ్యాంకుల జాతీయీకరణ ఒక గొప్ప సోషలిస్టు చర్యగా కాంగ్రెస్ లోని పలువురు అభ్యుదయ వాదులు చెప్పుకున్నారు. ఇంకోవైపున అది అంతగా ప్రాధాన్యత ఏమీ లేని ఒక సాధారణ నిర్ణయం మాత్రమేనని, దానివలన పెట్టుబడిదారులకు పెద్దగా తేడా ఏమీ అనిపించలేదని, అందుకే వారు ఆ చర్యను పట్టించుకోలేదని వామపక్షాల లోని తీవ్రవాద విమర్శకులు భావించారు. ఈ రెండు ధోరణులూ సరైనవి కావు. ద్రవ్య పెట్టుబడి స్వభావాన్ని వివరిస్తూ రుడాల్ఫ్ హిల్ఫెర్డింగ్ అనే ప్రముఖ మార్క్సిస్టు ఆర్థికవేత్త ఒక గ్రంథం రాశాడు. సామ్రాజ్యవాదం గురించి లెనిన్ తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పుడు ఆ గ్రంథం పైన ఎక్కువగా ఆధారపడ్డాడు. ఆ రుడాల్ఫ్ హిల్ఫెర్డింగ్ ఒక సందర్భంలో జర్మనీ లోని ప్రధానమైన ఆరు బ్యాంకులను గనుక జాతీయం చేసేస్తే దాంతో జర్మన్ పెట్టుబడిదారీ వర్గం నడ్డి విరిగిపోతుందని వాదించాడు. అది వొట్టి ఆశావాదం మాత్రమే. పెట్టుబడిదారీ వ్యవస్థలో బ్యాంకులను కేవలం జాతీయం చేసేసినంత మాత్రాన తేడా వచ్చేయదు. జాతీయం కాకమునుపు ఆ బ్యాంకులు ఏవిధంగా పెట్టుబడిదారులకు ఉపయోగ పడ్డాయో, అదేవిధంగా జాతీయం అయిన తర్వాత కూడా ఉపయోగపడితే ఆ జాతీయీకరణ వలన పెట్టుబడిదారీ వ్యవస్థ నడ్డి ఏమీ విరిగిపోదు. కేవలం ఆరు బ్యాంకులను జాతీయం చేసివూరుకుంటే చాలదు. అంతకన్నా ఎక్కువ విస్తృత ప్రభావం కలిగించే విధానాలు కూడా చేపట్టాలి. అప్పుడే ఏదైనా తేడా కనిపిస్తుంది. అటువంటప్పుడు బ్యాంకులను జాతీయం చేసినా, చేయకపోయినా అందువలన పెట్టుబడిదారులకు ఎటువంటి తేడా ఉండదు అని గనుక నిర్ధారణకు వస్తే అది తప్పు. బ్యాంకుల వద్ద ఉండే విస్తారమైన ఆర్థిక వనరులను వారి ఇష్టం వచ్చిన రీతిగా వినియోగించే అవకాశం వాటిని జాతీయం చేస్తే గుత్త పెట్టుబడిదారీ వర్గం కోల్పోతుంది. అది వారికి నిస్సందేహంగా ఒక ఎదురుదెబ్బ. అందుచేతనే వారు దానిని తీవ్రంగా ప్రతిఘటించారు. మన భారతదేశం వరకూ చూసుకున్నప్పుడు వలస పాలన నుండి విముక్తి పొందిన ఇతర మూడవ ప్రపంచ దేశాల మాదిరిగానే ఇక్కడ కూడా ప్రభుత్వ నియంత్రణలో పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించే వ్యూహం రూపొందించారు. ఆ వ్యూహం లోని ఒక అంతర్భాగమే ఈ బ్యాంకుల జాతీయీకరణ. పలు మూడవ ప్రపంచ దేశాలలో సాగిన సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాల నాయకత్వం ఆయా దేశాల పెట్టుబడిదారీ వర్గాల చేతుల్లోనే ఉండిపోయింది. అందువలన వలస పాలన నుండి బైటపడ్డాక తర్వాత కాలంలో ఆ దేశాలు అనుసరించిన అభివృద్ధి విధానపు వ్యూహం సోషలిజాన్ని నిర్మించే లక్ష్యంతో కాక, పెట్టుబడిదారీ విధానాన్ని నిర్మించే లక్ష్యంతోనే సాగింది. ఐతే ఆ పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదం పైన ఆధారపడకుండా స్వంతంగా కొనసాగేందుకు పూనుకుంది. ఆ కారణం చేత అది దేశీయంగా విస్తృత ప్రాతిపదికన లభించే వనరుల పైన, మార్కెట్ పైన ఆధారపడవలసి వచ్చింది. అందువలన అది ఒక మేరకు రైతాంగం సాగించే వ్యవసాయాన్ని, చిన్న ఉత్పత్తిదారులు చేపట్టే ఉత్పత్తిని ప్రోత్సహించింది. మామూలుగా అయితే పెట్టుబడిదారీ విధానపు విస్తరణ అనేది చిన్న రైతులపైన, చిన్న ఉత్పత్తిదారుల పైన విరుచుకుపడి, వారిని ధ్వంసం చేస్తూ ముందుకు సాగుతుంది. కాని ఇక్కడ మన దేశంలో, అందుకు కొంత భిన్నంగా వారిని కాపాడుతూ ముందుకు సాగవలసిన అగత్యం ఏర్పడింది. ఇంకో విధంగా చెప్పాలంటే ఇక్కడ జరిగినది సోషలిజం నిర్మాణమూ కాదు, అదే సమయంలో సాంప్రదాయంగా సాగే పెట్టుబడిదారీ విధాన విస్తరణా కాదు. ఒకవైపు నుండి సామ్రాజ్యవాద దేశాల పెట్టుబడి పెత్తనం నుండి దూరంగా ఉంటూ సాపేక్షంగా తమ స్వతంత్రతను నిలబెట్టుకోవడం, ఇంకోవైపు పెట్టుబడిదారీ వ్యవస్థ తాలూకు విధ్వంసం నుండి చిన్న ఉత్పత్తిదారులను, చిన్న రైతులను కాపాడుకుంటూ రావడం- ఇదే స్వాతంత్ర్యానంతర కాలంలో మన దేశంలో అనుసరించిన అభివృద్ధి వ్యూహం. ఐతే ఇందులో రైతాంగం లోని కొన్ని తరగతులను, భూస్వాములను పెట్టుబడిదారీ వ్యవసాయ విధానం వైపు తీసుకువచ్చే ధోరణి కూడా కలిసివుంది. ఈ మొత్తం వ్యూహం సక్రమంగా అమలు జరగాలంటే ఈ అభివృద్ధి క్రమంలో ప్రభుత్వం స్వయంగా పెట్టుబడులు పెట్టడం, నియంత్రించడం, అదుపు చేయడం అవసరం అవుతుంది. ఇది సాంప్రదాయంగా కొనసాగే పెట్టుబడిదారీ విధానానికి భిన్నమైనటువంటిది. ఈ వ్యూహానికి జవహర్‌లాల్ నెహ్రూ "సోషలిస్టు తరహా సమాజాన్ని నిర్మించడం" అని పేరు పెడితే, మైకేల్ కాలెక్కీ వంటి ఆర్థికవేత్తలు "మధ్యంతర రాజ్యవ్యవస్థ" అన్నారు. ఈ అభివృద్ధి వ్యూహం ఎంతో కాలం కొనసాగేది కాదని, ఏదో ఒక దశలో అది సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానంలోకే మళ్ళుతుందని వామపక్షాలు మొదటి నుంచీ విమర్శించుతూ వచ్చాయి. వాస్తవానికి ఇప్పుడు అదే జరుగుతోంది.

ఈ విధంగా సాంప్రదాయ పెట్టుబడిదారీ పంథా వైపు మళ్ళడం వెనుక మనం గమనించవలసిన కీలకాంశం ఏమంటే , ఆ విధంగా మారే క్రమంలో మన అభివృద్ధి వ్యూహం తనకున్న సాపేక్ష స్వతంత్రతను కోల్పోయి సంపన్న దేశాల ఆధిపత్యానికి లోబడవలసి వస్తుంది. దాని పర్యవసానంగా ఆ అభివృద్ధి క్రమంలో సమాజం లోని అసమానతలు తీవ్రంగా పెరుగుతాయి. సామ్రాజ్యవాదం గుప్పెట్లో చిక్కడం వలన దేశాభివృద్ధి జరిగే క్రమం దెబ్బతినిపోయి జాతీయోద్యమ లక్ష్యాన్నే దెబ్బతీస్తుంది. భారతదేశానికి సంబంధించిన అభివృద్ధి వ్యూహం రూపొందిన కొంత కాలం తర్వాతనే బ్యాంకుల జాతీయీకరణ జరిగింది. ఐనప్పటికీ, ఆ వ్యూహం సక్రమంగా అమలు జరగడానికి ఈ చర్య చాలా కీలకమైనదిగా ఉంది. ఒక దేశం ఏ విధమైన అభివృద్ధి పంథాను చేపడుతుందో, దానికి అనుగుణంగానే ఆయా సామాజిక, భౌగోళిక, రంగాలవారీ రుణ పంపిణీ జరగాలి. రుణం అనేది పెట్టుబడి మీద అదుపును ప్రతిబింబిస్తుంది. అందువలన అభివృద్ధి వ్యూహానికి అనుగుణంగా రుణ పంపిణీ జరిగేటట్టు గ్యారంటీ చేయవలసి వుంటుంది. సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానానికి భిన్నంగా, ప్రభుత్వ నియంత్రణ కింద అమలు జరిగే పెట్టుబడిదారీ అభివృద్ధి విధానంలో పెట్టుబడిదారీ విధానాన్ని ప్రభుత్వం నియంత్రిస్తుంది. చిన్న తరహా ఉత్పత్తిని, చిన్న రైతాంగాన్ని కాపాడుకుంటూ, ఇంకోపక్కన సంపన్న దేశాలనుండి మన దేశ ఆర్థిక స్వయంప్రతిపత్తిని కాపాడుకుంటూ ఉండాలంటే రుణ పంపిణీ మీద ప్రభుత్వం అదుపు కలిగివుండడం చాలా కీలకం ఔతుంది. ఈ అదుపు బ్యాంకుల జాతీయీకరణ ద్వారా మాత్రమే సాధ్యం ఔతుంది. వాస్తవానికి మొదట్లో ప్రభుత్వం ప్రైవేటు బ్యాంకులపై ''సామాజిక నియంత్రణ''ను అమలు చేయడానికి ప్రయత్నించింది. తద్వారా ఆ బ్యాంకులు ఇచ్చే రుణాలను నియంత్రించాలని చూసింది. అయితే అటువంటి "సామాజిక నియంత్రణ'' ఆచరణలో నిష్ఫలం కావడంతో ఆ బ్యాంకులను జాతీయం చేయడం వినా రుణ పంపిణీని నియంత్రించడానికి వేరే దారి లేకపోయింది. 1969లో జరిగిన బ్యాంకుల జాతీయీకరణ తర్వాత కొంత కాలానికి మరికొన్ని చిన్న ప్రైవేటు బ్యాంకులను మరొక విడతలో జాతీయం చేయడం జరిగింది. ఇదంతా బలమైన ప్రభావం కలిగించింది. వ్యవసాయానికి, చిన్న ఉత్పత్తి రంగానికి సంస్థాపరమైన రుణ సౌకర్యాన్ని అది అందుబాటు లోకి తెచ్చింది. వడ్డీ వ్యాపారుల గుప్పెట్లో చాలా కాలంగా చిక్కుకునిపోయిన రైతాంగానికి అది వెసులుబాటు కల్పించింది. దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ వ్యవస్థ విస్తరించడానికి దోహదపడింది. సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానంలో రుణాలను పొంది ఆ సొమ్మును స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు ఉపయోగించడం పరిపాటి. అటువంటి స్పెక్యులేటివ్ కార్యకలాపాలకు అవకాశం లేకుండా జాతీయం చేయబడిన బ్యాంకింగ్ వ్యవస్థ ఒక అడ్డుగోడ మాదిరిగా నిలబడగలిగింది. ఈ బ్యాంకు రుణాలలో అధిక భాగం రైతాంగంలో పలుకుబడి కలిగిన సెక్షన్లకే దక్కిందన్నది నిజం. ఐతే, అంతకు ముందు కాలంతో పోల్చితే జాతీయీకరణ తర్వాత సంస్థాగత రుణాల పంపిణీ ఎక్కువ సెక్షన్లకు అందింది. తక్కిన పెట్టుబడిదారీ దేశాలతో పోల్చితే నిస్సందేహంగా ఎక్కువ విస్తారమైన తరగతులకు ఈ రుణాలు అందాయి. దీనికి హరిత విప్లవం తోడైంది. ఈ హరిత విప్లవం వలన పర్యావరణానికి కలిగిన పర్యవసానాల విషయంలో అభ్యంతరాలెన్ని ఉన్నప్పటికీ, సామ్రాజ్యవాదులు చెలాయించిన "ఆహార సామ్రాజ్యవాదపు" బంధనాల నుండి మన దేశం బైట పడగలిగిందన్నది వాస్తవం. అటువంటి హరిత విప్లవం లేకుంటే మన దేశం ఇప్పటికీ సామ్రాజ్యవాదుల పైనే ఆధారపడవలసి వుండేది. ఈ విధంగా ప్రభుత్వ నియంత్రణలో అమలు జరిగిన పెట్టుబడిదారీ అభివృద్ధి వ్యూహాన్ని ప్రపంచవ్యాప్తంగా బలపడిన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి దెబ్బతీసింది. ఈ అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో అత్యంత సన్నిహితంగా కలిసిపోయిన భారత బడా బూర్జువా వర్గం అంతవరకూ అమలు జరిగిన వ్యూహాన్ని కాస్తా మధ్యలోనే విడిచిపెట్టింది. నయా ఉదారవాద విధానాలను బలపరిచేవారి గొంతుక పెరిగింది. జాతీయ బ్యాంకులను ప్రైవేటీకరించాలన్న డిమాండు ముందుకొచ్చింది. అమెరికన్ సామ్రాజ్యవాదం తన దూతలు నారీ సమ్మర్స్, టిమ్ గీత్‌నర్ వంటి వారి ద్వారా ఒత్తిడి పెంచింది. దానిని స్థానికంగా బలపరిచిన వారు జాతీయ బ్యాంకులు లాభసాటిగా నడవడం లేదన్న వాదనను ముందుకు తెచ్చారు. అసలు ఈ వాదనే పూర్తిగా అసమంజసమైనది. బ్యాంకులు లాభాల కోసం కాకుండా దేశ ప్రయోజనాల కోసం పని చేయాలన్న లక్ష్యంతో వాటిని జాతీయం చేశారన్న వాస్తవాన్ని ఈ వాదన పూర్తిగా విస్మరించింది. సాంద్రాయ పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహించడమే నయా ఉదారవాదం అసలు లక్ష్యం. ఆ విధానంలో ఎటువంటి అదుపూ లేని విధంగా పెట్టుబడి వ్యవహరించడం వలన అనివార్యమైన పరిణామాలు సంభవిస్తాయి. చిన్న ఉత్పత్తిదారుల మీద విరుచుకుపడి వారిని దెబ్బ తీయడం జరుగుతుంది. చిన్న రైతులు వ్యవసాయంలో నిలదొక్కుకోలేని పరిస్థితులు ఏర్పడతాయి. మార్కెట్‌ను అదుపు చేయడం గాని నియంత్రించడం కాని చేయలేని స్థితిలో ప్రభుత్వం వుంటుంది. ఆదాయాలలో, సంపదలో వ్యత్యాసాలు విపరీతంగా పెరుగుతాయి. రైతాంగ ఆత్మహత్యలు విపరీతంగా పెరిగింది ఇందువల్లనే. ప్రభుత్వం విద్య, వైద్యం వంటి అత్యవసర సేవలను అందించే బాధ్యత నుండి వెనక్కు తగ్గింది. దేశంలో అత్యంత సంపన్నులుగా ఉన్న ఒక్క శాతం వ్యక్తులకు దేశ సంపదలో 6 శాతం వాటా 1982 నాటికి ఉండేది. అది కాస్తా 2013-14 వచ్చేసరికి ఏకంగా 22 శాతానికి పెరిగిపోయింది. ఈ శతాబ్దంలోనే ఇది అత్యంత అధిక పెరుగుదల. ఈ పర్యవసానాలన్నీ సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానం వైపు మళ్ళడం వలన వస్తున్నవే. బ్యాంకులను ప్రైవేటీకరించాలన్న డిమాండ్ కూడా దాని ఎజండాలో ఒక భాగమే. నయా ఉదారవాదం తన ఎజండాను ముందుకు తెచ్చి అమలు జరుపుతున్న కొద్దీ దాని దారుణ స్వభావం మరింత బాహాటంగా వ్యక్తం ఔతున్నది. కరోనా మహమ్మారి విస్తరించివున్న కాలంలో కార్మికహక్కులను కాలరాసే చట్టాలను తేవడం, వ్యవసాయంలో కార్పొరేట్ పెట్టుబడి స్వైరవిహారానికి అవకాశం కల్పించే విధంగా మూడు నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకురావడం ఈ ధోరణికి సూచికలు. నిజానికి మోడీ ప్రభుత్వం తీసుకున్న ప్రతీ ప్రధాన ఆర్థిక చర్యా- జి.ఎస్.టి మొదలుకొని, పెద్ద నోట్ల రద్దు, వ్యవసాయ చట్టాలు వంటివి- దేశంలోని చిన్న ఉత్పత్తిదారులను దెబ్బ తీసే లక్ష్యంతోనే వచ్చాయి. నయా ఉదారవాద ఎజండాలో భాగంగా కొల్లగొట్టి పోగేసుకునే పెట్టుబడిదారీ విధానాన్ని ప్రోత్సహిస్తున్నాయి. బ్యాంకుల ప్రైవేటీకరణ కూడా సరిగ్గా ఇటువంటి విధానాన్నే బలపరుస్తుంది. ఇప్పటిదాకా ఏకాస్త అయినా చిన్న రైతులకు అందుతున్న సంస్థాగత రుణాలను వారికి దక్కకుండా చేస్తుంది (వాస్తవానికి ఈ సయా ఉదారవాద రాజ్యంలో ఇప్పటికే చాలామంది చిన్న రైతులకు ఈ విధమైన రుణాలు దక్కకుండా పోతున్న మాట వాస్తవం). దానివలన చిన్న రైతులు పూర్తిగా చితికిపోయే పరిస్థితి దాపురిస్తుంది. ఆ విధంగా చిన్న రైతులు చితికిపోవడం వలన కలిగే పర్యవసానాలు కేవలం ఆర్థిక వ్యవస్థకే పరిమితం కావు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట ఫలితంగా పుట్టుకొచ్చిన ప్రభుత్వ నియంత్రణ విధానం దేశం స్వంత కాళ్ళపై నిలవడానికి ఏవిధంగా దోహదం చేసిందో మనం ఇంతకు ముందే చెప్పుకున్నాం. మనవంటి దేశాలలో సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానం గనుక అమలు జరిగితే, కొల్లగొట్టి పోగేసుకునే పెట్టుబడిదారీ విధానం అమలు కొనసాగితే... దాని వలన దెబ్బ తినిపోయే చిన్న ఉత్పత్తిదారులను, చిన్న రైతులను కార్మిక వర్గంలోకి ఇముడ్చుకోగలిగే శక్తి ఈ సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానానికి ఏమాత్రమూ లేదు. యూరప్ ఖండంలో గతంలో దెబ్బతినిపోయిన చిన్న ఉత్పత్తిదారులంతా కార్మిక వర్గంలోకి ప్రవేశించగలిగారంటే అందుకు కారణం వారంతా ఆనాటికి కొత్తగా కనుగొన్న అమెరికా ఖండంలో కల్పించబడిన అవకాశాలను ఉపయోగించుకోగలగడమే. అటువంటి అవకాశమే గనుక ఆనాడు లేకపోయినట్లైతే, సాంప్రదాయ పెట్టుబడిదారీ విధానం వారిని ఎన్నటికీ కార్మిక వర్గంలోకి ఇముడ్చుకోగలిగి వుండేది కాదు. మన వంటి దేశాలలో దెబ్బ తినిపోతున్న చిన్న ఉత్పత్తిదారులకు అటువంటి అవకాశాలేవీ లేవు. కనుక ఈ కొల్లగొట్టి పోగేసుకునే పెట్టుబడిదారీ విధానం ఒక సామాజిక సంక్షోభానికి దారి తీయకమానదు. మన దేశం కూడా దెబ్బతినిపోయిన ఇతర మాజీ వలస దేశాల గుంపులో కలిసిపోయి...సామ్రాజ్యవాదుల ముందు 'దేహీ' అంటూ సహాయం కోసం దేబిరించే దుస్థితి రాకుండా ఉండాలంటే... ఈ కొల్లగొట్టి పోగేసుకునే పెట్టుబడిదారీ విధానాన్ని వ్యతిరేకించాలి. అందులో భాగంగా ఈ మూడు నల్ల వ్యవసాయ చట్టాలను, బ్యాంకుల ప్రైవేటీకరణను కూడా వ్యతిరేకించడం చాలా ముఖ్యం.

# సోము వీర్రాజు కావాలనే మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారు

**టీడీపీతో పొత్తులో ఉన్నప్పుడు హిందువుల మనోభావాలు గుర్తుకురాలేదా..?**
**బీజేపీ డ్రామా యాత్రలు ఎవరి మెప్పు కోసం**
**ప్రశాంత ప్రొద్దుటూరులో మీ ఉనికి కోసం అలజడులు సృష్టిస్తారా..?**
**సోము వీర్రాజును ప్రశ్నించిన ఎమ్మెల్యే శ్రీ మల్లాది విష్ణు**



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తోందని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో అన్ని మతాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఇటువంటి సమయంలో ఆలయాల సందర్శన పేరుతో రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు సోము వీర్రాజు డ్రామా యాత్రలకు ఎందుకు తెరదీశారో ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. 2016లో కృష్ణాపుష్కరాల సమయంలో దేవాలయాలను కూల్చుతూ టీడీపీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హిందూ ధార్మిక సంఘాలు ముక్తకంఠంతో తీవ్రంగా వ్యతిరేకించాయి. ఆనాడు ధార్మిక సంఘాలకు మద్దతుగా సోమువీర్రాజు ఆలయాలను ఎందుకు సందర్శించలేదు..? చంద్రబాబు హయాంలో శతాబ్దాల నాటి చరిత్ర ఉన్న పురాతన ఆలయాల మొదలు చిన్న ఆలయాల వరకు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం తొలగించారు. మరీ ముఖ్యంగా విజయవాడ నగరంలో పదుల సంఖ్యలో ఆలయాలను కూల్చివేశారు. ఆనాడు సోము వీర్రాజు ఎందుకు నోరు మెదపలేదు..? చంద్రబాబు గడచిన 5 ఏళ్ళ పాలనలో 20 వేల ఆలయాలు మూతపడే పరిస్థితి ఏర్పడినప్పుడు దేవాలయాల్లో కనీసం నైవేద్యం పెట్టే దిక్కు కూడా లేనప్పుడు పొత్తులో ఉండి మీరు ఏం సాధించారు..? నేడు జగన్మోహన్ రెడ్డి హయాంలో దేవాలయాలన్నీ ధూపదీప నైవేద్యాలతో, నిత్య కైంకర్యాలతో కళకళలాడుతున్నాయి. వైవీ సుబ్బారెడ్డి ఆలోచనతో గోమాత విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు గుడికో గోమాత కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగింది. ఇవన్నీ మీ కంటికి కనబడటం లేదా..? తిరుమల తిరుపతి దేవస్థానానికి జీఎస్టీ నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం అనేక సందర్భాలలో కేంద్ర ప్రభుత్వానికి విన్నవించినా పెడచెవిన పెడుతూ వస్తున్నారు. శ్రీవారి హుండికి కానుకలుగా వచ్చిన నలిగిన నోట్లు, పాత రూ.1,000, రూ.500 నోట్లను రిజర్వు బ్యాంకు లేదా ఏ ఇతర బ్యాంకుల్లోనైనా డిపాజిట్ చేసేందుకు అనుమతించాలని విజ్ఞప్తి చేసినా ఇప్పటివరకు కనీసం స్పందించలేదు. ఇది కేంద్ర ప్రభుత్వ సహాయ నిరాకరణకు నిదర్శనం కాదా..? తెలుగుదేశం హయాంలో బీజేపీ భాగస్వామ్యంతోనే ఆలయ వ్యవస్థను చంద్రబాబు నిర్వీర్యం చేసింది మర్చిపోయారా..? తిరుమలలో పోటు గదులను మూసివేసి వాటిలో తవ్వకాలు జరిపారు. దుర్గమ్మ గుడిలో అర్ధరాత్రి తాంత్రిక పూజలు నిర్వహించారు. అర్చకులకు వంశపారపర్యమైన హక్కులు కల్పించమంటే.. గొంతెమ్మ కోర్కెలు కోరవద్దని అవమానించారు. ఆలయాలపై చంద్రబాబు హయాంలో నియమించిన పాలక మండళ్ళ పెత్తనం అధికమై వేధింపులు తట్టుకోలేక అర్చకులు ఆత్మహత్యలు చేసుకున్నారు. అమరావతి సదావర్తి భూములతో సహా రాష్ట్రవ్యాప్తంగా దేవాలయాల భూములను మింగేశారు. ఇవన్నీ మీ భాగస్వామ్యంలో జరగలేదా..? తెలుగుదేశంతో పొత్తులో ఉన్నప్పుడు ఇవన్నీ మీ కంటికి కనిపించలేదా..? ఆనాడు హిందువుల మనోభావాలు సోమువీర్రాజుకు ఎందుకు గుర్తుకురాలేదు..? జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత తెలుగుదేశం హయాంలో కూల్చివేతకు గురైన ఆలయాల పునర్నిర్మాణంతో జీవకళను సంతరించుకుంటున్నాయి. టీటీడీ ప్రవేశపెడుతున్న కార్యక్రమాలతో ప్రజలలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోంది. ఇటువంటి సమయంలో మీ డ్రామా యాత్రలు ఎవరి మెప్పు కోసం..? పైగా ప్రశాంతంగా ఉన్న ప్రొద్దుటూరులో వివాదం రేపాలని ప్రయత్నిస్తున్నారు. టిప్పు సుల్తాన్ విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వ అనుమతి ఇంకా రాకముందే విగ్రహాన్ని పెట్టేస్తున్నట్లు ధర్నా చేయడం ఏమిటి..? ఇప్పటికైనా మీరు చేస్తున్న మత రాజకీయాలకు స్వస్తి పలికి అన్ని మతాల శ్రేయస్సుకై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు స్వాగతించాలని కోరుకుంటున్నాను.



## వై.యస్.ఆర్ జీవిత సాఫల్య పురస్కారాలు

**నగరంలో అవార్డుల ప్రధానోత్సవ వేదిక ఏర్పాట్ల పరిశీలన**

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : దివంగత ముఖ్యమంత్రి వై.యస్ . రాజశేఖర రెడ్డి జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వివిధ రంగాల్లో ప్రతిభకనబరిచిన విశిష్ట వ్యక్తులకు ఈనెల 7 వ తేదీన వై.యస్.ఆర్ . జీవితసాఫల్య , వై.యస్.ఆర్ . సాఫల్య పురస్కారాలు ప్రకటించిన విషయం తెలిసిందే . వ్యవసాయం , కళలు , సంస్కృతి , సాహిత్యం మొద లైన 6 విభాగాల్లో అవార్డులు ప్రకటించడం జరిగింది . విశిష్ట సేవలు అందించిన కోవిడ్ వారియర్స్ తో పాటు అసామాన్య ప్రతిభ కనబరిచిన సామాన్యులకు కూడా ప్రభుత్వం పురస్కారాలు అందజేయనుంది . సంస్థలు , వ్యక్తులకు కలిపి 62 అవార్డులు ప్రకటించారు . ఈనేపథ్యంలో ఆగష్టు 13 న వైయస్ఆర్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డులు , వైయస్ఆర్ అచీవ్ మెంట్ అవార్డులను ప్రధానం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది . వైయస్ఆర్ లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డుకు రూ . 10 లక్షలు నగదు , జ్ఞాపిక , వైయస్ఆర్ అచీవ్ మెంట్ అవార్డుకు రూ . 5 లక్షలు నగదు , జ్ఞాపికను అందించనున్నారు . 6 కేటగిరీల క్రింద మొత్తం 62 అవార్డులను ప్రధానం చేయనున్నారు . ఈనేపథ్యంలో నగరంలోని ఏ 1 ప్లస్ కన్వెన్షన్ హాలును మంగళవారం జిల్లా కలెక్టరు జె . నివాస్ , వియంసి కమిషనరు వి.ప్రసన్న వెంకటేష్ లు పరిశీలించారు . అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమానికి సంబంధించి వేదిక ఏర్పాట్లు , ఇతర ఏర్పాట్లుకు సంబంధించి ఏ 1 ప్లస్ కన్వెన్షన్ హాలు ఏమేర అనువుగా ఉంటుందో వారు పరిశీలించారు . వేదిక నిర్మాణ ఏర్పాట్లుకు సంబంధించి పలు సూచనలను కలెక్టరు జె.నివాస్ చేసారు .

## బైక్ తగలబెట్టిన నిందితుడి అరెస్టు



కంచికచర్ల జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామంలోని హను మాన్ పేట తోట స్వామి కి చెందిన పల్సర్ బైక్ తగల బెట్టిన సంఘటనలో నిందితుడిని పోలీసులు మంగళ వారం అరెస్టు చేశారు. ఈ నెల 24న రాత్రి తోట స్వా మి ఇంటి ముందు బైక్ పెట్టి నిద్రపోయారు. 25న ఉ దయం లేచేసరికి బైక్ దగ్ధమై ఉంది. ఈ సం ఘటనపై స్వామి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అత ని ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన పోలీసులు స్పెష ల్ టీం ను ఏర్పాటు చేశారు. ఈ కేసులో అదే ప్రాం తా నికి చెందిన చిన్నంశెట్టి కృష్ణ ప్రసాద్ అనే వ్యక్తి బైక్ త గలబెట్టినట్లుగా గుర్తించారు. మంగళవారం స్థానిక యస్ఐ రంగనాథ్ నిందితుడిని అదుపులోకి తీసు కు న్నారు. స్థానిక సర్కిల్ కార్యాలయంలో సిఐ ఐ వి నా గేంద్ర కుమార్ నిందితుడిని మీడియా ముందు ప్రవేశ పెట్టి కేసు వివరాలను వివరించారు. ఆ రెండు కుటుం బాల మధ్య పాత కక్షలు ఉండటం వల్ల నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.కాగా కేవలం 24గంటల వ్యవధిలో ఈ కేసును ఛేదించిన హెడ్ కానిస్టేబుల్ ప్ర భాకర్ ను సిఐ అభినందించి నగదు రివార్డ్ అంద జే శారు.

## రూ.200 కోట్ల వ్యయంతో భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ లపై ఫ్లై ఓవర్ల నిర్మాణం

**– రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని**



గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి: రూ.200 కోట్ల వ్యయంతో విజయవాడ – భీమవరం, గుడివాడ – మచిలీపట్నం రైల్వే ట్రాక్ లపై ఫ్లైఓవర్లను నిర్మిస్తున్నట్టు రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. మంగళవారం కృష్ణాజిల్లా గుడివాడలో మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ పట్టణంలో భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ ల దగ్గర నిత్యం ట్రాఫిక్ సమస్యలు పెరుగుతూ వస్తున్నాయన్నారు. ఎన్నో ఏళ్ళుగా రెండు ఫ్లై ఓవర్ల నిర్మాణం కోసం కృషి చేస్తున్నామన్నారు. మచిలీపట్నం ఎంపీగా వల్లభనేని బాలశౌరి బాధ్యతలు చేపట్టిన వెంటనే గుడివాడలో ఫ్లై ఓవర్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి బడ్జెట్ లో నిధులు మంజూరయ్యేలా కృషి చేశారన్నారు. దీనిలో భాగంగా లెవల్ క్రాసింగ్ గేట్ –52 విజయవాడ – భీమవరం రైల్వే ట్రాక్ పై ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ.125 కోట్లు, లెవల్ క్రాసింగ్ గేట్ –3 గుడివాడ – మచిలీపట్నం రైల్వే ట్రాక్ పై మరో ఫ్లైఓవర్ నిర్మాణానికి రూ. 75 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ రెండు ఫ్లైఓవర్లకు సంబంధించిన డిజైన్లను తయారు చేసి నేషనల్ హైవే అధికారులు, కేంద్ర ప్రభుత్వానికి పంపుతామన్నారు. ఫ్లైఓవర్లను నిర్మించే ప్రాంతంలో బైపాస్ రోడ్లు ఉంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు రావని చెప్పారు. గుడివాడలో ఫ్లై ఓవర్లు నిర్మించే ప్రాంతంలో బైపాస్ రోడ్లు ఉండడం వల్ల కొంత జాప్యం జరిగిందన్నారు. భీమవరం, మచిలీపట్నం రైల్వే ట్రాక్ ల దగ్గర ఎన్నో ఏళ్ళుగా గుడివాడ ప్రజలు పడుతున్న ఇబ్బందులను బందరు ఎంపీ బాలశౌరి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ దృష్టికి తీసుకువెళ్ళడం జరిగిందన్నారు. దీంతో వన్ టైం డెవలప్మెంట్ స్కీం కింద గుడివాడలో రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందన్నారు. ఇదిలా ఉండగా రైల్వే ట్రాల నిర్మాణానికి సంబంధించి ఫైనల్ ఆర్డర్ రావాల్సి ఉందన్నారు. ప్రస్తుతం సర్వే పనులు జరుగుతున్నాయన్నారు. గుడివాడ – మచిలీపట్నం రైల్వే ట్రాక్ పై నిర్మించే ఫ్లైఓవర్ను గుడివాడ రూరల్ మండలం బిళ్ళపాడు దగ్గర నుండి గుడివాడ పట్టణంలోని ఆటోనగర్ పెట్రోల్ బంక్ వరకు నిర్మించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అక్కడి నుండి పట్టణంలోకి 150 మీటర్ల రోడ్డు తర్వాత నుండి మరో ఫ్లైఓవర్ గుడివాడ – భీమవరం రైల్వే ట్రాక్ పై కోతిబొమ్మ సెంటర్ వరకు నిర్మిస్తామన్నారు. ఈ ఫ్లైఓవర్లకు ఇరువైపులా రోడ్లు, అండర్ టన్నెల్స్ నిర్మాణం తదితరాలపై కూడా దృష్టి సారిస్తున్నామన్నారు. గుడివాడలో రెండు ఫ్లైఓవర్ల నిర్మాణానికి కృషి చేస్తానని మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని చెప్పారు. ఈ ఫ్లై ఓవర్ల నిర్మాణం కోసం బాలశౌరి అనేకసార్లు పార్లమెంట్ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ఎంపీ బాలశౌరికి గుడివాడ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు ఫ్లైఓవర్లు , అండర్ టన్నెల్స్ నిర్మాణం పూర్తయితే గుడివాడ – పామర్రు జాతీయ రహదారిపై ట్రాఫిక్ సమస్యలు పూర్తిస్థాయిలో తొలగిపోతాయని చెప్పారు. గుడివాడ మీదుగా మచిలీపట్నం , పామర్రు , అవనిగడ్డ తదితర ప్రాంతాలకు వెళ్ళే వాహనదారులు కూడా రైల్వే ట్రాక్ ల దగ్గర గంటల తరబడి ట్రాఫిక్ లో చిక్కుకునే పరిస్థితి లేకుండా పోతుందని మంత్రి కొడాలి నాని తెలిపారు.

## శాస్త్ర సాంకేతిక రం గాల్లో భారతీయుల ఖ్యాతిని ప్రపంచానికి చాటిన క్షిప ణి పితామహుడు డా. ఏపీజే అబ్దుల్ కలాం:మాజీ శాసనసభ్యురాలు సౌమ్య



నందిగామజులై 27, ప్రజాపాలన ప్రతినిధి: స్థానిక తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో డా. ఏపీజే అబ్దుల్ కలాం వ ర్ధంతి సందర్భంగా తెదేపా నేతలతో కలిసి ఆయన చి త్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యదేశం కో సం జీవితాంతం తపించిన దేశభక్తుడు, భారతదేశ రక్షణ రంగాన్ని అగ్రపథంలో నిలిపి, దేశ ఖ్యాతిని విశ్వ వ్యాప్తం చేసిన గొప్ప శాస్త్రజ్ఞుడు, మాజీ రాష్ట్రపతి, భా రతరత్న ఏపిజే అబ్దుల్ కలాం అని ఆమె ఈ సంద ర్భంగా ఆ మహనీయుడి సేవలను గుర్తుచేసారు.

## దిశ బిల్లుపై ఏపీ నుంచి స్పందన రాలేదు

ఢిల్లీ: ఏపీలోని మహిళల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన దిశ బిల్లుపై తమ అభ్యంతరాలకు ఏపీ ప్రభుత్వం నుంచి తిరిగి స్పందన రాలేదని లోక్‌సభలో హోంశాఖ తెలిపింది. లోక్‌సభలో వైసీపీ ఎంపీ గోరంట్ల మాధవ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అజయ్‌కుమార్ మిశ్రా సమాధానం ఇచ్చారు. రాష్ట్రం పంపిన దిశ బిల్లుపై తమ అభ్యంతరాలను హోంశాఖ మంత్రిత్వశాఖ లేవనెత్తింది. దీంతో పలు అంశాలపై వివరణ కోరినట్లు హోంశాఖ పేర్కొంది. తాము లేవనెత్తిన అభ్యంతరాలకు, వివరణలకు రాష్ట్ర ప్రభుత్వం స్పందించలేదని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి పేర్కొన్నారు.

## టిట్కో ఇండ్లను లబ్దిదారులకు నివాసయోగ్యంగా వసతులు కల్పించకపోతే ఆగస్టు 15 నాటికి గృహ ప్రవేశం చేస్తాం: జూనెబోయిన శ్రీనివాసరావు



జగ్గయ్యపేట27జులై(ప్రజా పాలన)గత రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ,లబ్దిదారుల భాగస్వామ్యంతో టిట్కో గృహాలను నిర్మించింది. రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆందోళనలో భాగంగా ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం టిట్కో ఇండ్లకు మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు నివాసయోగ్యంగా అందిస్తామని ప్రకటనలు చేసి,హ డావుడి చేసింది. ఈ టిట్కో ఇండ్లతో పాటుగా పట్ట ణంలో సెంటు స్థలాని కూడా కేటాయించిన సంగతి తె లిసిందే. సిపిఐ రాష్ట్ర సమితి పిలుపు మేరకు జగ్గ య్యపేట పట్టణంలో గల టిట్కో ఇండ్లను,ప్రభుత్వ స్థలాలను సిపిఐ జగ్గయ్యపేట పట్టణ సమితి బృందం సందర్శించింది. ఈ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణ సిపిఐ కార్యదర్శి జూనెబోయిన శ్రీనివాసరావు మాట్లా డుతూ నేటికి టిట్కో ఇండ్లను గాని,కొత్తగా ఇచ్చిన ప్ర భుత్వ ఇండ్ల స్థలాలలో నిర్మాణాలను రాష్ట్ర ప్రభు త్వం చేయలేదని అన్నారు. టిట్కో ఇండ్ల నిర్మాణాలు కొంత మేర పూర్తి అయ్యి ఉంటే,వాటికి కనీస మౌలిక సదుపాయాలు కల్పించి లబ్దిదారులకు నివాసయ్యో గ్యంగా ఉంచలేక పోయారని ఆయన అన్నారు. ప్రజల సొమ్ము రాళ్ళ పాలనట్లుగా,ప్రభుత్వం ప్రజల సొమ్ము ని వృద్ధా చేస్తున్నట్లుగానే ఉందని అన్నారు. ఇ ప్పటి కైన రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి కి ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే టిట్కో ఇండ్ల నిర్మాణాలలో మౌలిక సదుపాయాలు కల్పించి లబ్ది దారులకు అందించాలని,అదే విధంగా ప్రభుత్వం కే టాయించిన నివేశన స్థలంలో ఇండ్ల నిర్మాణాలను ప్రా రంభించి వాటిని కూడా లబ్దిదారులకు అందిం చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. లేని యెడల ఆగస్టు 15 వ తేది నాటికి లబ్దిదారులతో సామూహిక గృహ ప్రవేశం చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్ర మంలో సిపిఐ మండల కార్యదర్శి అంబోజి శివాజీ,సి పిఐ పట్టణ నాయకులు పోతుపాక వెంకటేశ్వర్లు, మా శెట్టి.రమేష్,బోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## దేశాన్ని ఒక వైజ్ఞానిక ప్రబల శక్తిగా అభివృద్ధి చేసిన ఘనుడు ఏపీజే అబ్దుల్ కలాం :ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



నందిగామ. జులై 27, ప్రజాపాలన ప్రతినిధి, : పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా నిర్వహించారు ,ముందుగా కలాం చిత్రపటానికి శాసనసభ్యుడు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రా వు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలిస్టిక్ క్షిప ణి , వాహన ప్రయోగ టెక్నాలజీ అభివృద్ధికి ఏపీజే అ బ్దుల్ కలాం చేసిన కృషి మరువలేనిదని ,శాస్త్రవేత్త గా నే కాకుండా రాష్ట్రపతిగా దేశానికి అందించిన సేవలు ఎనలేనివన్నారు. అదేవిధంగా అబ్దుల్ కలాం భారత దేశపు అత్యున్నత పురస్కారాలైన భారత రత్న ,పద్మ విభూషణ్, పద్మభూషణ్ ,40 విశ్వవిద్యాలయాలనుం చి గౌరవ డాక్టరేట్లతో పాటు ఎన్నో పురస్కారాలు పొం దారని, నేటి యువత అబ్దుల్ కలాం జీవితాన్ని ఆ ద ర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ కౌన్సిల్ సభ్యు లు , వార్డు ఇంచార్జ్ లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నా యకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు .

# మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని, విద్యుత్ సంస్కరణల బిల్లు వెనక్కి తీసుకోవాలి:వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్



నందిగామ, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రంలోని మోడీ ప్ర భుత్వ రైతు కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతి రేకంగా ఆగస్టు 9వ తేదీన పట్టణ మండల కేంద్రాల్లో జరిగే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట కళ్యాణ్ పిలుపునిచ్చారు. మంగళవారం నందిగా మ సుందరయ్య భవనంలో జరిగిన సమావేశంలో కోట కళ్యాణ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభు త్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చే యాలని, విద్యుత్ సంస్కరణల బిల్లు వెనక్కి తీసు కో వాలని ,పంటల కనీస మద్దతు ధరలకు భద్రత కల్పిం చాలని ఢిల్లీ సరిహద్దుల్లో గత ఎనిమిది నెలలుగా లక్షలాది మంది రైతులు ఉద్యమం చేస్తున్నారని తెలిపా రు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ విరమించా లని, నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని కార్మిక వర్గం పోరాడుతుందని అన్నారు. కార్మిక రంగం రైతాంగంతో కలిసి మోడీ కార్పొరేట్ అనుకూల విధానాలపై దేశ వ్యాప్త ఉద్యమం లో భాగంగా ఆగస్టు 9వ తేదీన ప ట్టణ మండల కేంద్రంలో జరిగే నిరసన కార్యక్రమాల్లో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ఇతర ప్ర జానికం పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయా ల ని కోరారు. విశాఖ ఉక్కు, ఇతర ప్రభుత్వ రంగ సం స్థల ప్రైవేటీకరణ కార్పొరేటీ కరణ ఆపాలని డిమాండ్ చేశారు. పెట్రోల్, డీజిల్ , గ్యాస్, నిత్యావసర వస్తువు ల ధరలు తగ్గించాలని ,ఉ పాధి హామీ కి నిధులు పెం చి అందరికీ పనులు కల్పించాలని కోరారు. పట్టణ పే దలకు ఉపాధి హామీ పథకం అమలు చేయాలని, ఉ పాధి వేతనాలు కులాలవారీగా అందరికీ ఒకేసారి చె ల్లింపులు చేయాలని, బకాయిలు చెల్లించాలని డి మాండ్ చేశారు. కౌలు రైతుల రక్షణ కోసం చట్టం తీ సుకురావాలని ,రుణ సదుపాయం కల్పించాలని కో రారు. కోవిడ్ నియంత్రణకు తోడ్పడుతున్న ఫ్రంట్ లై న్ వారియర్ ల అందరికీ రూ. 50 లక్షల బీమా పథ కం వర్తింపు చేయాలని ,అదనపు వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వేదా ద్రి-కంచల, చింతలపూడి ఎత్తిపోతల పథకాలకు ని ధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పశ్చి మ కృష్ణా ప్రాంతంలో సుబాబుల పంటకు కనీసం 50 00 రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ మార్కెట్ క మిటీల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకు లు చనుమోలు సైదులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ ఖాసిం, సిఐటియు నం దిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్, సిఐటి యు నాయకులు చాట్ల రవి, కర్రీ వెంకటేశ్వరరావు, రై తు సంఘం నాయకులు మన్నేపల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల సంఘం సామాజిక సేవలు స్ఫూర్తి దాయకం:తహసీల్దార్ సంధ్య శ్రీ






చీరాల(ఒంగోలు),జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: పట్టభద్రుల సంఘం సామాజిక సేవలు స్ఫూర్తి దాయకమని, సామాజిక సేవలో సంఘం సభ్యులందరూ,నిత్యం నిమగ్నమై ఉండటం ప్రశంసనీయమని తహసీల్దార్ సంధ్య శ్రీ అన్నారు. పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని , వేటపాలెం మండల తహసీల్దార్ సంధ్యశ్రీ ప్రారంభించారు. చీరాల ఏరియా హాస్పిటల్, బ్లడ్ బాంక్ ఇంచార్జి డాక్టర్ .పి. సుభాషిణి పర్యవేక్షణ లో రక్త దాన శిబిరం లో దాతలనుండి రక్తాన్ని సేకరించారు .సంఘ అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు మాట్లాడుతూ, వేటపాలెం ప్రముఖ ఆయుర్వేద వైద్యులు డాక్టర్.బట్ట బదరినాథ్, అందరికి స్ఫూర్తిని ఇచ్చే విధంగా తొలుత రక్తదాన దాతగా విచ్చేయటంతో, అనేకమంది రక్త దానం చేసేందుకు ముందుకు వచ్చారన్నారు. రక్తదానం చేయుటవల్ల ఎటువంటి నష్టం ఉ ండదని, వారికి కొంత సమయము లోపే తిరిగి రక్త శాతం పెరుగుదల ఉండును అని వైద్యులు తెలుపుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ సంధ్యశ్రీ మాట్లాడుతూ,పట్టభద్రుల సంఘం ఇటువంటి సేవాకార్యక్రమాలు నిర్వహించుట ప్రశంసనీయమని, సంఘం వారిని అభినందించారు. ఆరోగ్యవంతమైన వారు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. ఈ తహసీల్దార్ గా ఇటీవలే బాధ్యత లు తీసుకొని, యింత మంచి కార్యక్రమంలో పాల్గొనే అవకాశం రావటం ఆనందంగా ఉందన్నారు., ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి వైద్యులు ఎంత అవసరమో, కొన్ని సందర్భాల్లో రక్తం అంతే అవసరమని,దీని ప్రాధాన్యత తెలిసి, ఇటువంటి కార్యక్రమానికి ప్రాధాన్యత ఇచ్చిన పట్టభద్రుల సంఘాన్ని, సంఘ ప్రతినిధులను అభినందించారు. రక్త దాన శిబిరం లో 20మందికి పైగా రక్తదాతలు పాల్గొని రక్తదానం చేశారు. శిబిరంలో పాల్గొన్న దాతలకు, వైద్య సిబ్బందికి ,సహాయకులకు, సంఘ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ అభినందనలు తెలియజేశారు. దాతలందరికి ఏరియా వైద్య శాల ప్రశంసా పత్రాలను అందచేసి, దాతలను అభినందించారు. కార్యక్రమంలో సంఘ సహాయ కార్యదర్శి సుంకర వెంకటలక్ష్మీ ప్రసాద్,సభ్యులు రావి మస్తాన్ రెడ్డి, గుడుమూటి శేఖర్, వంకా శ్రీనివాసరావు, కరణం మురళీకృష్ణ, శివ ప్రసాదరావు,కోటిస్వామి గుప్తా, నాగరాజు, పూల శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, సామాజిక సేవకులు అన్నంరాజు సుబ్బారావు పాల్గొన్నారు.



# రోజా పదవులపై బెట్టింగ్..!

తిరుపతి, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: విధేయతకు జగన్ ఈసారి అవకాశమిస్తే ఖచ్చితంగా ఆర్కే రోజాకు కేబినెట్ లో చోటు దక్కాలి. లేకుంటే విధేయతకే జగన్ విలువ ఇవ్వనట్లవుతుంది. వైసీపీ ఎమ్మెల్యే ఆర్కే రోజా కు ఈసారి మంత్రి పదవి వస్తుందా? రాదా? అన్న దానిపై పార్టీలో విస్తృతమైన చర్చ జరుగుతోంది. ఆర్కే రోజాకు ఇప్పటికే ఏపీఐఐసీ ఛైర్మన్ పదవి ఉండటంతో ఈసారి కూడా మంత్రిపదవి దక్కదని కొందరు చెబుతుండగా, ఖచ్చితంగా జగన్ కేబినెట్ లో తీసుకుంటారని కొందరు అంటున్నారు.ఆర్కే రోజా మంత్రి పదవి విషయంలో పెద్దయెత్తున బెట్టింగ్ లు కూడా ప్రారంభమయ్యాయి. ఆర్కే రోజా మాత్రం జగన్ తనకు న్యాయం చేస్తారన్న నమ్మకంతో ఉన్నారు. నిజంగానే రోజా వైసీపీకి విలువైన నేత. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన వాయిస్ తో అధికార పార్టీని ఇరుకున పెట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించి వైసీపీ క్యాడర్ లో జోష్ నింపగలిగారు. అధికార పార్టీతో గొడవ పడి ఏడాది పాటు సస్పెండ్ అయ్యారు.అటువంటి ఆర్కే రోజాను కాదని నిన్న గాక మొన్న పార్టీలో చేరిన వారికి మంత్రిపదవులను ఇస్తే జగన్ విశ్వసనీయత మీద మరక పడే అవకాశముంది. ఆర్కే రోజా ను సామాజికవర్గ పరంగా దూరం పెట్టాల్సిన అవసరం లేదంటున్నారు. ఆమె సినీ నటిగా, రాజకీయ నేతగా కులాలు, మతాలకు అతీతంగా అందరూ అభిమానిస్తారు. అటువంటి సమయంలో రెడ్డి కులం ముద్ర వేసి ఆర్కే రోజాను మంత్రిపదవికి దూరం చేయవద్దన్న కామెంట్స్ కూడా సోషల్ మీడియాలో విన్పిస్తున్నాయి.ఇప్పటికే తన నియోజకవర్గంలో ఆర్కే రోజాపై సొంత పార్టీలోని ప్రత్యర్థులే కత్తులు దూస్తున్నారు. ఆమెకు వ్యతిరేకంగా కుట్రలు జరుగుతున్నాయి. అయినా ఆమె తనకు మంత్రి పదవి వస్తుందన్న ఆశతో ఓపికగా భరిస్తూ వస్తున్నారు. మంత్రి పదవి రాకపోతే ఆర్కే రోజా బరస్ట్ అవుతారన్నది వాస్తవం. అది పార్టీకే మంచిది కాదన్న వ్యాఖ్యలు విన్పిస్తున్నాయి. అయితే జగన్ మాత్రం రోజా లాంటి విధేయత గల నేతలకు ఈసారి అవకాశం కల్పిస్తారన్న టాక్ మాత్రం పార్టీలో విన్పిస్తుంది. ఆర్కే రోజా మంత్రి పదవిపై పెద్దయెత్తున బెట్టింగ్ లు నడుస్తుండం విశేషం.

# రాచమల్లుకు పదవీ భయం

కడప, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: రాజకీయాల్లో తన మన ఉండవు. నెంబరు 2 స్థానాన్ని ఎవరూ అంగీకరించరు. తనతో సమానంగా ఎదిగే వారిని తొక్కేయడానికే చూస్తారు. భవిష్యత్ లో తనకు పోటీ అవుతారన్న అనుమానం కావచ్చు. భయం కూడా కావచ్చు. ఇప్పుడు వైసీపీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఇదే పరిస్థి?తిని ఎదుర్కొంటున్నారు. రాచమల్లు శివప్రసాద్ రెడ్డి రెండు సార్లు ప్రొద్దుటూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వచ్చే ఎన్నికల్లో?నూ హ్యాట్రిక్ విజయం సాధించాలనుకుంటున్నారు.రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వైసీపీ అధినేత జగన్ కు నమ్మిన బంటు. జగన్ ను ఆరాధించే ఎమ్మెల్యేల్లో రాచమల్లు ఒకరు. వీర విధేయుడిగా పేరపొందిన రాచమల్లు శివప్రసాద్ రెడ్డిలో ఇప్పుడు భయం మొదలయింది. దీనికి కారణం ఎవరో కాదు. తాను అత్యంతగా నమ్మి, ఆరాధించే జగనే కారణం. తనను ప్రొద్దుటూరు రాజకీయాల నుంచి సైడ్ చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అనుమానం.ఇందుకు కారణాలు కూడా లేకపోలేదు. ఇటీవల గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ప్రొద్దుటూరు కు చెందిన రమేష్ యాదవ్ కు జగన్ కేటాయించారు. బీసీ సామాజికవర్గానికి కేటాయింపుల్లో భాగంగా ఇచ్చారని అందరూ భావించారు. కానీ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ఆలోచన వేరే విధంగా ఉంది. తనకు భవిష్యత్ లో చెక్ పెట్టడానికే రమేష్ యాదవ్ ను జగన్ ఎమ్మెల్సీని చేశారన్న అనుమానం ఆయనను పట్టి పీడిస్తుంది.దీనికి తోడు రమేష్ యాదవ్ ఎమ్మెల్సీ అయిన వెంటనే ఆయన సామాజికవర్గం నేతలు ఆయన పంచన చేరిపోయారు. ఇది రాచమల్లుకు మరింత అవమానంగా మారింది. అందుకే రమేష్ యాదవ్ ను రాజకీయంగా ఎదగనివ్వకుండా చేయాలని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వర్గీయులు నిత్యం ప్రయత్నిస్తున్నారు. ఆయన కార్యాలయంపై నిఘా ఉంచారు. ఆయనను కలుస్తున్న వ్యక్తులకు వార్నింగ్ లు కూడా వెళుతున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ కే వార్నింగ్ కాల్స్ వచ్చాయి. దీని వెనక ఎవరున్నారన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. మొత్తం మీద ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి కి రాజకీయ బతుకు భయం పట్టుకుందన్నది మాత్రం వాస్తవం.

# వర్షాకాలం...రోగాల భయం

ఒంగోలు, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: వర్షాకాలం.. వ్యాధుల వ్యాప్తికి అనువైనది. ఎక్కడికక్కడ వర్షం నీరు, మురుగు నిల్వ ఉండటంతో దోమలు వ్యాప్తి చెందుతాయి. జనంపై దాడి చేస్తాయి. వ్యాధుల వ్యాప్తికి కారణం అవుతాయి. దోమల నివారణలో ఆరోగ్య శాఖ, పంచాయతీరాజ్ శాఖలు ఏమాత్రం అలక్ష్యం చేసినా అతిసారా, డయేరియా, చికున్ గున్యా, విషజ్వరాలు ప్రబలే అవకాశాలు ఉన్నాయి. పారిశుధ్యం మెరుగుపరచని కారణంగా గతేడాది జిల్లాలో 1.10 లక్షల మంది విషజ్వరాల బారిన పడ్డారు. మొత్తం 71 మందికి పైగా మరణించారు. ఈ నేపథ్యంలో వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చని వైద్యులు సూచిస్తున్నారు. దోమలు కుట్టడం వల్ల మలేరియా, డెంగీ, చికున్‌గున్యా, ఫైలేరియా, మెదడు వాపు వ్యాధులు సోకుతాయి. ప్లాస్మోడియం, ఫాల్లిఫారం అనే పరాన్న జీవి కలిగి ఉన్న ఆడ ఎనాఫిలిస్ దోమ కుట్టడం వల్ల మలేరియా వస్తుంది. చలితో కూడిన జ్వరం దీని లక్షణం. సకాలంలో స్పందించి వైద్య సేవలు పొందకపోతే మరణించే అవకాశాలూ లేకపోలేదు.ఈ వ్యాధి కూడా నీటి నిల్వలో పెరిగే ఈజిప్ట్, టైగర్ దోమల వల్ల వస్తుంది. తీవ్రమైన జ్వరాలు, కీళ్లనొప్పులు, ఒళ్లు నొప్పులు వస్తాయి. మందులు వాడితే తగ్గినట్టుండి మళ్లీ వస్తుంది. వైద్యుని పర్యవేక్షణలో చికిత్స పొందాలి.మంచినీరు, మురుగు నీటిలో పెరిగిన ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ లేదా టైగర్ దోమ కుట్టడం వల్ల డెంగీ సోకుతుంది. డెంగీ హేమరేజస్ ఫీవర్, డెంగీ షాక్ సింగ్రోమ్‌కు గురైతే మరణాలు సంభవించే అవకాశాలు ఉన్నాయి. ఈ వ్యాధి సోకితే తీవ్రమైన జ్వరం, శరీరం ఎర్రగా కందిపోయి దద్దుర్లు రావడం, కళ్లు కదిలించలేక పోవడం, ఒళ్లు, కండరాల నొప్పులు, సాధారణ వాంతులు, రక్తం వాంతులు అవుతాయి. రక్తంలో ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోతుంది. వ్యాధిగ్రస్తుడు వైద్యుల పర్యవేక్షణలో ఉండాల్సి వస్తుంది. వ్యాధి నయం అయ్యే వరకు మందులు వాడాలి.క్యూలెక్స్ దోమ కుట్టడం వల్ల వస్తుంది. ఈ వ్యాధి చిన్నపిల్లలకు ఎక్కువగా సంక్రమిస్తుంది. ఈ వ్యాధి వల్ల కళ్లు తిరగడం, రోగి అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరుగుతుంది. కదల్లేని నిస్సహాయ స్థితికి చేరుకుంటారు. పందులకు కుట్టిన వ్యాధికారక వైరస్ దోమలు మనుషులకు కుట్టడం వల్ల వ్యాధి సంక్రమిస్తుంది. పరిశుభ్రమైన వాతావరణం కలిగి ఉండాలి. మురుగు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి. పరిసరాల్లో చెత్తాచెదారం, పేడదిబ్బలు దూరంగా వేయాలి. కొబ్బరి బొండాలు, పాత టైర్లు, వినియోగించని మట్టి పాత్రలు, పూల కుండీలు, దోమలు అభివృద్ధి చెందే పనికిరాని పరికరాలు ఇళ్లకు దూరంగా ఉంచుకోవాలి. ఇంట్లో ఫ్రిజ్, కూలర్లు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి వస్తువులను ఎండబెట్టడం ద్వారా దోమలను నివారించుకోవచ్చు. దోమలు నివాసాల్లోకి రాకుండా కిటికీలు, తలుపులు సాయంత్రం మూసివేయాలి. దోమల నిర్మూలనకు కాయిల్స్ వాడాలి.



## ప్రైవేట్ ఐటిఐ కళాశాలలలో ఉన్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తా - జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎస్.ఏ.సత్తార్



ఒంగోలు, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రైవేట్ ఐటిఐ కళాశాలల లో ఉన్న సమస్యల పరిష్కారానికి అంకితభావంతో కృషి చేస్తానని అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన ఎస్ ఏ సత్తార్ అన్నారు. చీరాల మండలం ఈపురుపాలెంలో ఐటిఐ కళాశాల నిర్వహిస్తున్న సత్తార్, జిల్లా జనరల్ సెక్రెటరీ గా ఎంపిక కావడం పట్ల, పలువురు ఆయా రంగాల ప్రముఖులు హర్షం వ్యక్తం చేసి, సత్తార్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.ఎపిఎస్‌పి ఐటిఐ ఎంఎ - ప్రైవేట్ ఐటిఐ అసోసియేషన్(అప్పైటిమ), 2021 కొత్తకమిటీ ఎన్నికలు ఒంగోలులో జరిగాయి. స్టేట్ మెంబర్‌గా కె.శ్రీనివాస రావు , ఆద్యంతం పోటాపోటీగా జరిగిన ఈ ఎన్నికలలో జిల్లా ప్రెసిడెంట్‌గా షేక్.మహబూబ్ భాషా, జనరల్ సెక్రటరీగా ఎస్.ఏ.సత్తార్, ట్రెజరర్ గా బి .శ్రీనివాస రావు , వైస్ ప్రెసిడెంట్ గా ఎం.దివాకర్ , జాయింట్ సెక్రటరీ గా జి.లక్ష్మీ నారాయణ, ఈసీ మెంబర్ గా బీవీ మోహన్ రావు, రత్నం శెట్టి ఎన్నుకో బడ్డారు. ఎన్నికలు కె.గుండా రెడ్డి, చంద్ర శేఖర్ మరియు అశోక్ ల ఆధ్వర్యంలో జరిగాయి.

## చీరాల జనసేనలో పెరిగిన జోష్ - కార్యకర్తలలో ఉత్సాహం

**- జిల్లా కార్యదర్శిగా గూడూరు శివరాం ప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శిగా తోట రాజశేఖర్**





చీరాల(ఒంగోలు),జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: ప్రకాశం జిల్లా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గా చీరాల కు చెందిన గూడూరు శివరాంప్రసాద్, జిల్లా సంయుక్త కార్యదర్శిగా తోట రాజశేఖర్ లను నియమిస్తూ, పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. నిరంతరం ప్రజా సమస్యల పట్ల, సామాజిక సేవా దృక్పథంతో, పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు, అహర్నిశలు శ్రమిస్తూ, కులమతాలకు, రాజకీయాలకతీతంగా, అందరి వాళ్ళు గా ముద్రపడిన గూడూరు శివరాంప్రసాద్, తోట రాజశేఖర్ లకు జిల్లాస్థాయి పదవులు దక్కడం పట్ల, చీరాలలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలలో ఉత్సాహం, జోష్ పెరిగింది. మా మీద విశ్వాసముంచి,నమ్మకంతో పని చేస్తామని జిల్లాలో కార్యదర్శిగా గూడూరు శివరామ ప్రసాద్, సంయుక్త కార్యదర్శిగా తోట రాజశేఖర్ ను, నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్ కి,, జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ కి, గూడూరు శివరాంప్రసాద్, తోట రాజశేఖర్ లు, కృతజ్ఞతలు తెలియజేశారు.పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తమ వంతు కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

## కార్మికుల సంక్షేమం కోసం ట్రాక్టర్ గుర్తు కే ఓటు వేయాలి

**- వైయస్సార్ కార్మిక రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ రెడ్డి**



చీరాల(ఒంగోలు),జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: కార్మికుల సంక్షేమం కోసం ట్రాక్టర్ గుర్తు కే ఓటు వేయాలని అన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి, అమృత పాణి లను భారీ గజమాలతో సన్మానించి, కార్మికులు తమ అభిమానాన్ని చాటుకున్నారు.చీరాల ఐ ఎల్ టి డి గేటు దగ్గర జరిగిన సభలో, వైయస్సార్ కార్మిక రాష్ట్ర అధ్యక్షులు గౌతమ్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరించారు. తదుపరి వచ్చేనెల మూడవ తారీకు జరిగే గుర్తింపు ఎలక్షన్లో, ట్రా క్టర్ గుర్తుకే ఓటు వేయాలని కార్మికులను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, బీసీ కార్పొరేషన్ సభ్యులు అవ్వారు ముసలయ్య , వైఎస్ఆర్ సిపి ట్రేడ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వెంకటప్పరెడ్డి , కార్మిక శక్తి సభ్యులు కాలేషా , బ్రాంచ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు మరియు సెక్రటరీ వెంకట్రావు, వైయస్సార్ సిపి పార్టీ ఎలక్షన్ పరిశీలకులుగా కబీర్ తదితరులు, కార్మికులు పాల్గొన్నారు.



# బీద ఆధ్వర్యంలో ఆనందయ్య మందు పంపిణీ

కావలి ,జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: అల్లూరు మండలం నార్త్ మోపూరు పంచాయతీలో నెల్లూరు లోకసభ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి మరియు కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి సహకారంతో చారిటబుల్ ట్రస్ట్ దాతృత్వంతో 1400 కుటుంబాలకు విజయ డైరీ చైర్మన్ కె. రంగారెడ్డి చేతుల మీదగా ఆనందయ్య కరోన మందు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ కరోనా నివారణ మందు బీద మస్తానయ్య మన గ్రామానికి పంపించారని, ఈ మందు వాడుతూ అవసరమయితే ఇంగ్లీష్ మందులు కూడా వడవచని చెప్పారు. కరోనా మందు పంపించినందుకు మస్తానయ్య చల్లగా ఉండాలని అన్నారు. తమకు ఆనందయ్య మందు ఇచ్చినందుకు ఇతర నాయకులు, ప్రజలు బీద మస్తాన్ రావు కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సాయి కుమార్, మధు రెడ్డి, అబ్దుల్లా, భాస్కర్, చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మునిరాజ, రామమూర్తి, గ్రామ పెద్దలు, సచివాలయం సెక్రటరీ నీరజ మరియు ఇతర స్టాఫ్, వాలంటీర్లు మరియు మహిళలు పాల్గొన్నారు.





## జువ్వలగుంటపల్లిలో పొలంబడి కార్యక్రమం

ఏఎస్ పేట జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: ఏఎస్ పేట మండలం లోని జువ్వలగుంటపల్లి గ్రామంలో వేరుశనగ పైరు లో మండల వ్యవసాయ శాఖాధికారి టి.రజినీ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ వైఎస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు పైరులో నష్టపరిచే పురుగుల నివారణ మందులను పిచకారి చేయటం ఒక్కటే మార్గమని పైరును మేలుచేసే మిత్రపురుగులకు కాపాడుకోవడం రక్షక్ పంటలను వేయడం ఎర పంటలను పెంచడం మరియు లింగా రక్షక ఎర బుట్టలను ఏర్పాటు చేసి పైరును నష్టపరిచే పురుగుల ఉద్ధృతి తగ్గించడం జీవ సంబంధ సిలీ0ద్ర నాశీలను ఉపయోగించడం మొదలైన చర్యల వలన సాగు ఖర్చును తగ్గించవచ్చని ఆమె రైతులకు తెలిపారు ఈ సందర్భంగా పలు వ్యవసాయ మెళకువలను వివరించారు ఈ కార్యక్రమంలో ఏఈవో చిరంజీవి వీఏఏ తులసి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మోటర్ రిపేర్ చేయించండి సార్



వింజమూర్ జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: వింజమూరు పంచాయితీ పరిధిలోని లెక్కలవారిపాలెం గ్రామంలో గత ప్రభుత్వం లో తీవ్ర నీటి ఎద్దడి సమయంలో అప్పటి పంచాయితీ కార్యదర్శి గారు బోరు వేయించి కొత్త మోటారు బింగించి నీటి దాహం తీర్చారు. అయితే నాలుగు నెలల క్రితం మోటారు కాలిపోయింది. పంచాయితీ అధికారి సమాచారం ఇచ్చిన తరువాత మోటారు పెరికించి పైపులు పక్కనే ఉన్న దిబ్బలో వేశారు .ఇప్పటికి అది రిపేరుకు నోచుకోలేదు.మొదటగా మాగ్రామ నెంబర్ ద్వారా పంచాయితివారికి తెలియపర్చారు.గ్రామస్తులము కూడా చాలా సార్లు పంచాయితీ అధికారికి విన్నవించాము.రేపే వచ్చి బిగిస్తాము అని చెప్పారు .ఇంతవరకు రిపేరుకు నోచుకోలేదు .ఈ బోరు ద్వారా సగం గ్రామం నీటి సమస్య ఎదుర్కొంటుంది.ఒకవైపు దిబ్బలో పైపులు వేయడం ద్వారా అవి పశువులు తొక్కి పై పులు వంగిపోయినవి. మరియు శిలుము పట్టినవి .గతంలో గ్రామస్తుల దాహార్తిని తీసిన ఈ బోరుబావి శిథిలావస్థలో ఉన్నదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## కాలువల తొలగింపు పై హర్షం : గూడ నర్సారెడ్డి



వింజమూరు జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: వింజమూరు లో ప్రస్తుతం జరుగుతున్న కాలువలపై తొలగింపు పై తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గూడ నర్సారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పోలీస్ మరియు పంచాయతీ సిబ్బంది శభాష్ అనే విధంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు.ఇంతవరకు ఏ అధికారులు కూడా చేపట్టనటువంటి కార్యక్రమాన్ని ప్రస్తుత సి ఐ ఎస్ సాంబశివరావు ఎస్ ఐ బాజిరెడ్డి పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా చేయిస్తున్నారని అందుకు ఆయన వారికి అభినందనలు తెలియజేశారు .అదేవిధంగా భవిష్యత్తులో తిరిగి ఇలాంటి పరిస్థితి రాకుండా పటిష్టమైన చర్యలు చేపట్టి ముందు ముందు ప్రధాన రహదారికి ఇలాంటి కి ఆటంకాలు లేకుండాఅదేవిధంగా సెంట్రల్ లైటింగ్ కొన్ని బస్సులను బైపాస్ మీదుగా తిప్పితే ఊరికి బాగా ఉంటదని అదేవిధంగా డిపోలో ని పోవు మార్గం మధ్యలోనే మురికి కాలువలు బాగుచేసి పాదచారులకు ప్రయాణికులకు మురికి నీరు పైన పడకుండా మురికి నీరు గంగ మెట్ట పాతూరు కాలంలో కలిపితే బాగుంటుందని అదేవిధంగా పగలగొట్టిన కాలువలపై క్రిమికీటకాలు దోమలు ఎక్కువగా చేరకుండా పంచాయతీ అధికారులు వర్షం పడితే ఎక్కువ శాతం దోమలు క్రిమికీటకాలు చేరుతాయి కాబట్టి హుటాహుటిన వాటికి మరమ్మతులు చేయించివాటిపై అధికశాతం బీజింగ్ రసాయనిక పదార్థాలను చెల్లించడం వల్ల అంటువ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ వింజమూర్ కన్వీనర్ గూడా నర్సారెడ్డి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఏఎస్ పేట ఏఎస్ఐ గా మాల్యాద్రి బాధ్యతలు స్వీకరణ



ఏఎస్ పేట జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ ఏ.ఎన్.ఐ గా వి.మాల్యాద్రి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు గత రెండు సంవత్సరాల నుండి ఇక్కడే హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న మాల్యాద్రి ఇటీవల జరిగిన పదోన్నతుల్లో ఎఎస్ఐగా పదోన్నతి పొందారు జిల్లా ఎస్పీ వద్ద రిపోర్టు చేసుకున్న ఏఎస్ఐ మాల్యాద్రి ను ఏఎస్ పేట పోలీస్ స్టేషన్ లోని కొనసాగేటట్టు ఉత్తర్వులు జారీ చేయడంతో మంగళవారం ఆయన బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఎఎస్ఐ మాల్యాద్రి స్థానిక ఇది నిజం ప్రతినిధితో మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేస్తూ ఉన్నతాధికారుల సూచనల మేరకు ప్రజలకు లా%డ%ఆర్డర్ పరంగా మెరుగైన సేవలు అందిస్తానన్నారు. అనంతరం ఆయన ను స్థానిక పోలీస్ సిబ్బంది అభినందించారు

## అందరికీ అనుకూలంగా డిపాజిట్లపై వడ్డీ రేటు

### వింజమూర్ అభయం రాజేష్ నాయుడు



వింజమూర్, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: వింజమూర్ లోని కేంద్ర సహకార బ్యాంకు శాఖ ద్వారా వినియోగదారులకు డిపాజిట్లపై వడ్డీ రేట్లు అందరికీ అనుకూలంగా ఉన్నట్టు బ్యాంకు మేనేజర్ సందీప్ తెలిపారుమంగళవారం స్థానిక బ్యాంకు లో ఏర్పాటు చేసిన ఖాతాదారులు సమావేశంలో ఆయన మాట్లాడుతూ వడ్డీ రేట్లు వివరాలు ఇలా ఉన్నాయి సేవింగ్స్ డిపాజిట్లపై 3.50శాతం ఏడు రోజుల నుండి 45 రోజుల వరకూ 4.50శాతం 46 రోజుల నుండి 90 రోజుల వరకు 5.00శాతం 90 ఒక్క రోజు నుండి 179 రోజుల వరకు 5.50శాతం 180 రోజులు ఉండి 364 రోజులు వరకు 5.75శాతం ఒక సంవత్సరం నుండి మూడు సంవత్సరాల లోపు ఆరు శాతం మూడు సంవత్సరాల నుండి ఆ 5.75శాతం సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50శాతం ఇస్తారని ఆయన తెలిపారు అలాగే బంగారు ఆభరణాల హామీపై రుణ సౌకర్యం ఉందన్నారు మరియు లాకర్ల సౌకర్యం కూడా కలదు అని ఆయన తెలిపారు పెద్దలు చేసే డిపాజిట్లకు బ్యాంక్ నిబంధనల మేరకు ఇన్సూరెన్స్ బాధ్యత ఉ ందని అలాగే ఆర్.టి.జి.ఎస్ నెట్ సౌకర్యం కలదు ఉన్నారు 180 రోజులు పైబడి మరియు పదివేలకు పైగా డిపాజిట్ చేసిన సీనియర్ సిటిజన్ ఖాతాదారులకు 0.50శాతం అధిక వడ్డీని చెల్లిస్తామని తెలిపారు కావున ఖాతాదారులు గమనించి తమ బ్యాంకు సేవలను పొందాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది సొసైటీ సీఈఓ ఎం రామయ్య ఖాతాదారులు తదితరులు ఉన్నారు

## జగనన్న ఇంటి నిర్మాణాలపై అధికారులతో సమావేశం



కావలి ,జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: :గృహ నిర్మాణాల ప్రగతిని సమీక్షించి న మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న ఇళ్ల కాలనీ లో జరుగుతున్న ఇంటి నిర్మాణాలు గురించి మండల ప్రత్యేక అధికారి రమేష్ కుమార్ సమీక్ష సమావేశం నిర్వహించారు .నత్తనడకన జరుగుతున్న ఇంటి నిర్మాణాలపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్ మరియు లేవుట్ ప్రత్యేక అధికారులను ఇంటి నిర్మాణాల ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు. వెంటనే సదరు ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అవగాహన కల్పించి ఇంటి నిర్మాణాలు పూర్తి చేయవలసిందిగా కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపిడిఓ వెంకట సుబ్బారావు తాసిల్దార్ రవికుమార్ , ప్రత్యేక అధికారులు కృష్ణచైతన్య లక్ష్మీనారాయణ, కాంతారావు, అనేమడుగు, రుద్రకోట ,గౌరవరం పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్, హౌసింగ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## తోపుడుబండ్ల వారికి న్యాయం చేయాలి



వింజమూర్ జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: వింజమూరు పంచాయతీలో బంగ్లా సెంటర్ నుండి దేవత మాల్ సెంటర్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా ఆక్రమణలు తొలగించే నేపథ్యం లో రోడ్డు పక్కన తోపుడుబండ్ల వ్యాపారులకు అందరినీ తొలగించడం అన్యాయమని సిఐటియు మండల కమిటీ తీవ్రంగా ఖండించింది. దాదాపు 150 కుటుంబాలు రోడ్డు పక్కన తోపుడు బండ్లపై వ్యాపారాలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని ప్రస్తుతం మరో జీవనాధారం కోల్పోయి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సి ఐ టి యు మండల అధ్యక్షులు ఎం భాస్కర్ రెడ్డి బయన్న తిరుపాలు తెలిపారు. తన వ్యాపార నిమిత్తం రోజువారి నెలవారీ వడ్డీ కి తెచ్చుకునే వ్యాపారాలు సాధించుకున్న నేపథ్యంలో ఖాళీ చేయించడం వలన తమ జీవనోపాధి కోల్పోవడమే కాకుండా అప్పులు తీరే మార్గం కనిపించడం తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని వారు తెలిపారు కనుక సంబంధిత అధికారులు స్పందించి వెంటనే వారికి జీవనోపాధి మార్గాన్ని చూపించే న్యాయం చేయాలని వారు కోరారు న్యాయం జరగని పక్షంలో పోరాటం చేస్తామని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుమలయ్య సీనయ్య మాల్యాద్రి కాజా మొహిదీన్ పాల్గొన్నారు.

## ఘనంగా డా.అబ్దుల్ కలాం వర్ధంతి



కావలి ,జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: నేటి యువతకు డా .ఏ.పి.జె అబ్దుల్ కలాం ఆదర్శప్రాయుడని డివియస్ ఇంజనీరింగ్ కళాశాల సెక్రటరీ దామిశెట్టి బాల సురేష్ బాబు పేర్కొన్నారు.మంగళవారం నాడు కళాశాల నందు అబ్దుల్ కలాం వర్ధంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దామిశెట్టి బాల సురేష్ బాబు మాట్లాడుతూ నేటి విద్యార్థి లోకానికి అబ్దుల్ కలాం స్ఫూర్తి ప్రదాత అని ఆయన రాష్ట్రపతి గా , సైంటిస్ట్ గా మన దేశానికి చేసిన సేవలు అమోఘమని కొనియాడారు.ఆయన వర్దతి సందర్భంగా స్మరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు.కళాశాల ప్రిన్సిపల్ టి.వి రావు మాట్లాడుతూ దేశ అత్యున్నత పురస్కార భారతరత్న అందుకున్న అబ్దుల్ కలాం ఫోక్రాన్ ఘటన తో భారత ఖ్యాతిని ప్రపంచ నలుమూలలకు వ్యాపింపజేసిన మహోన్నత మైన వ్యక్తి అని కీర్తించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి రమేష్ బాబు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు

## సచివాలయ సిబ్బందిని ఎటువంటి వ్రాత పరీక్షలు, షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని డిమాండ్



వరికుంటపాడు జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సచివాలయ సిబ్బందిని ఎటువంటి వ్రాత పరీక్షలు, షరతులు లేకుండా రెగ్యులర్ చేయాలని వరికుంటపాడు మండల సచివాలయ సిబ్బంది మండల ఎంపిడివో మరియు ఎమ్మార్వో కి, వినతి పత్రం అందజేశారు..అనంతరం వారు మాట్లాడుతూ క్రెడిట్ బేస్ అసెస్మెంట్ సిస్టం ) విధానంలో ప్రభుత్వం వారు పెట్టే పరీక్షలో తప్పనిసరిగా సచివాలయ సిబ్బంది అందరూ కూడా ఉత్తీర్ణత కచ్చితంగా సాధించాలనే నిబంధనను ,అమలు పరచరాని, ప్రస్తుత ఈ పరిస్థితులలో పని ఒత్తిడి వల్ల రాత పరీక్షలో రాయలేమని, గనుక రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఒక్క సచివాలయ సిబ్బందిని ఎటువంటి పరీక్షలు షరతులు లేకుండా ప్రభుత్వం వారు తమ మీద దయవుంచి. పరీక్షలు రద్దు చేసి తమను రెగ్యులర్ చేయాలని కోరారు.

## క్షతగాత్రునికి ఆర్థిక సాయం



వింజమూరు జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: వింజమూరు లోనూ బాలుర ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ సమయంలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వలన షాక్కు గురై క్షతగాత్రు డైన గడ్డం రమణయ్య కు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ జూపల్లి రాజారావు మరియు స్థానిక వ్యక్తులు మిడదాల రాజా రామ్ రెడ్డి బండారు రమేష్ లు కలిసి సుమారుఆరు వేల రూపాయలను ఆయనకు అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు తోటి మానవులు కష్టపడుతున్న అయితే తమ కష్టంగా భావించి ఈ చిరు సాయాన్ని అందిస్తున్నట్లు వారు తెలియజేశారు . మరి కొందరు దాతలు సహకరించి ఆదుకోవాలని



## గాయపడిన జింక పిల్ల.. పోలీసుల శస్త్ర చికిత్స

అనంతసాగరం, జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: అనంతసాగరం మండలం కేంద్రమైన సోమశిల గ్రామ సమీపంలోని పొలాలకు వేసిన కంచెలో జింకపిల్ల చిక్కుకొని గాయపడి సంఘటన చోటు చేసుకొని ఉండటంతో స్థానికులు గమనించి సోమశిల ఎస్సై షేక్ సుభాని గారికి తెలియ పరచడం జరిగింది. ఈ సంఘటన తెలుసుకున్న ఎస్సై సుభాని తన సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి గాయపడిన జింక పిల్లను చికిత్స నిర్వహించడం జరిగింది,చికిత్స నిమిత్తం తమ కానిస్టేబుల్ పురుషోత్తం తో అనంతసాగరం పశువైద్యశాల కు పంపించి శస్త్ర చికిత్స చేయించడం జరిగినది.

## రామిశెట్టి వెంకట సుబ్బారావు ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు సహాయం



కావలి, (జులై 27, ప్రజాపాలన ప్రతినిధి: :బోగోలు మండలం తాళ్లూరు పంచాయతీ గిరిజన కాలనీలో రామిశెట్టి వెంకట సుబ్బారావు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం కార్య నిర్వాహకురాలు మెతుకు రాజేశ్వరి తండ్రి కత్తి వెంకయ్య 33వ వర్ధంతి సందర్భంగా పేద గిరిజనులకు చీరలు, లుంగీలు, పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జన్మను ఇచ్చిన తల్లిదండ్రులను గుర్తు చేసుకుంటూ అనాథలు, పేదలను ఆదరించడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసిపి నేత అమ్మిరిశెట్టి.శ్రీనివాసులు ట్రస్ట్ సభ్యులు రమేష్ బాబు, షకీల్ తదితరులు ఉన్నారు.

# ఆచార్య' షూటింగ్ ఇంకా అవ్వలేదా?



మెగా స్టార్ చిరంజీవి ఆచార్య సినిమా షూటింగ్ ను ఏప్రిల్ లో ముగించి మే లో సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు రావాలని భావించారు. మే 13వ తారీకున ఈ సినిమాను విడుదల చేసేందుకు అంతా సిద్దం చేశారు. ఇలాంటి సమయంలో కరోనా సెకండ్ వేవ్ కారణంగా షూటింగ్ నిలిచి పోయింది. రెండు వారాల షూటింగ్ బ్యాలన్స్ ఉందని.. సెకండ్ వేవ్ కాస్త తగ్గిన వెంటనే షూటింగ్ ను మొదలు పెట్టి రెండు వారాల లోపే ముగించేయాలని భావిస్తున్నట్లుగా యూనిట్ వర్గాల ద్వారా సమాచారం అందింది. ఇటీవల షూటింగ్ ప్రారంభం అయిన సమయంలో జులై నెలలోనే షూటింగ్ పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ అంతా భావించారు. రామ్ చరణ్ పై షూటింగ్ ముగించిన దర్శకుడు కొరటాల శివ ప్రస్తుతం చిరంజీవిపై కీలక సన్నివేశాలను హైదరాబాద్ లో చిత్రీకరిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ షెడ్యూల్ తో సినిమా ముగియనుంది అనుకుంటూ ఉండగా తాజాగా యూనిట్ సభ్యులు కాకినాడ పోర్ట్ లో షూటింగ్ కోసం ఆచార్య యూనిట్ సభ్యులు వెళ్లబోతున్నారనే వార్తలు మొదలు అయ్యాయి. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం ఆచార్య సినిమా షూటింగ్ కాకినాడ షెడ్యూల్ తో ముగియబోతుందట. ముందుగ అనుకున్నదాని ప్రకారం కాకినాడ షెడ్యూల్ లేదని.. చివరి నిమిషంలో అనుకున్నారేమో అంటూ సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. మొత్తానికి ఆచార్య సినిమా షూటింగ్ పూర్తి అయ్యిందని చాలా మంది అనుకుంటున్నారు కాని కీలక సన్నివేశాల షెడ్యూల్ బ్యాలన్స్ ఉందని తాజాగా యూనిట్ సభ్యులు చెప్పుకొచ్చారు. ఆచార్య సినిమాను జులై లో ముగించి ఆగస్టు నుండి లూసీఫర్ షూటింగ్ లో చిరంజీవి జాయిన్ అయితే ఆయన పుట్టిన రోజు వరకు లూసీఫర్ రీమేక్ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేసే అవకాశం ఉందని అంతా ఆశపడ్డారు. కాని ఆగస్టులో కూడా ఆచార్య సినిమా ఉంటుంది కనుక లూసీఫర్ షూటింగ్ ఆరంభం అయ్యేది అనుమానమే.. అప్పుడు చిరు బర్త్ డే కు లూసీఫర్ అప్ డేట్ రావడం కూడా అనుమానమే అంటూ మెగా కాంపౌండ్ నుండి అనధికారిక వార్తలు వస్తున్నాయి. ఆచార్య సినిమా పై ఉన్న అంచనాల నేపథ్యంలో ఏమాత్రం ఛాన్స్ తీసుకోకుండా దర్శకుడు కొరటాల శివ ఈ సినిమాను పక్కా కమర్షియల్ మూవీగా అలాగే ఒక మంచి సోషల్ మెసేజ్ మూవీగా తీర్చిదిద్దే పనిలో ఉన్నాడు. ఆయన సినిమా లు ఇప్పటి వరకు ఒక్కటి కూడా ఫ్లాప్ అవ్వలేదు. ప్రతి ఒక్కటి కూడా భారీ వసూళ్లను నమోదు చేస్తున్నాయి. కనుక ఆచార్య సినిమా అంతకు మించి అన్నట్లుగా వసూళ్లను దక్కించుకోవడం ఖాయం అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. చిరంజీవి మరియు చరణ్ లు నటించడం వల్ల సినిమా స్థాయి మరింతగా పెరిగింది. మణిశర్మ సంగీతం అందిస్తుండటంతో పాటల కోసం అభిమానులు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఒక పాట సినిమా రేంజ్ ను అమాంతం పెంచేసింది. ముందు ముందు వచ్చే పాటలు కూడా తప్పకుండా బిగ్గెస్ట్ సక్సెస్ గా నిలుస్తాయనే నమ్మకంను అంతా కలిగి ఉన్నారు. ఈ ఏడాది లో ఆచార్య సినిమా విడుదల చేయాలని మెగా స్టార్ భావిస్తున్నాడట. అయితే కరోనా అందుకు సహకరిస్తుందా అనేది చూడాలి.

# బడ్డింగ్ హీరోల థ్రిల్లర్ డ్రామాలు థియేటర్లకు రప్పిస్తాయా?



2020లో కరోనా మహమ్మారీ మొదటి వేవ్ అనంతరం సాయిధరమ్ నటించినసోలో బ్రతుకే సో బెటర్ మొదటి సినిమాగా రిలీజై డీసెంట్ కలెక్షన్స్ సాధించింది. ఇప్పుడు సెకండ్ వేవ్ తర్వాత ఇద్దరు బడ్డింగ్ హీరోలు నటించిన థ్రిల్లర్ సినిమాలు రిలీజవుతున్నాయి. టాలీవుడ్ కంబ్యాక్ కోసం ఎదురు చూస్తున్న క్రమంలో ఈ రెండిటి రిజల్ట్ ఏ తీరుగా ఉండనుంది. ఇంతకుముందులానే ప్రజలు థియేటర్లకు వస్తారా రారా? .. ఉత్కంఠగా వేచి చూస్తున్న క్షణమిది. ఇంతకీ బరిలో దిగుతున్న ఆ ఇద్దరు యువహీరోలు ఎవరు? అంటే..సత్యదేవ్ వర్సెస్ తేజ సజ్జ...! కోర్టు డ్రామా థ్రిల్లర్ వర్సెస్ లవ్ డ్రామా థ్రిల్లర్...! కాంపిటీషన్ సాగనుందన్న టాక్ వినిపిస్తోంది. రెండు సినిమాలు థ్రిల్లర్లే.. ఇద్దరూ బడ్డింగ్ హీరోలే.. ఇద్దరూ డీసెంట్ ఓపెనింగ్స్ కోసం కష్టపడాల్సిందే.. అయితే తిమ్మరుసు (సత్యదేవ్) ట్రైలర్ తదితర అంశాలు కారణంగా ఇంట్రెస్ట్ క్రియేట్ చేశాడు. అలానే మరోవైపున తేజ సజ్జ ఆడియెన్స్ ని ఆకట్టుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నాడు. తాజా చిత్రం ఇష్క్ తో విజయం అందుకోవాలన్న తపనతో హార్డ్ వర్క్ చేసాడు. జాంబీ రెడ్డితో అతడు విజయం అందుకుని తేజ సజ్జా రెట్టించిన ఉత్సాహంలో ఉండగా... ఓటీటీలో ఉమామహేశ్వర ఉగ్రరూపస్యతో సత్యదేవ్ మెప్పించి హుషారుగా ఉన్నాడు. ఈ నెలాఖరున రెండు సినిమాల రిజల్ట్ తేలనుంది. మరోవైపు ఈ రెండు సినిమాల్లో నటించిన హీరోయిన్లు బడ్డింగ్ హీరోయిన్లే. ఆ ఇద్దరికీ తెలుగులో పెద్ద ఐడెంటిటీ లేదు. ఇష్క్ లో తేజ సజ్జా సరసన నటించిన వింక్ గర్ల్ ప్రియా వారియర్ కి దేశం మొత్తం ఫ్యాన్స్ ఉన్నా ఆ ఫ్యాన్స్ ఈ బ్యూటీ ఇంకా సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సియర్ గానే చూస్తున్నారు. మరోవైపున టాక్సీవాలా సినిమాతో క్రేజ్ తెచ్చుకుని ఆచితూచి అడుగులు వేస్తూ తనకు నచ్చిన కథనే ఎంచుకుంటూ మళ్లీ రెండేళ్ల గ్యాప్ తరువాత ఆడియెన్స్ ముందుకు వస్తోంది ప్రియాంక జవాల్కర్. ప్రమోషనల్ టీజర్ ట్రైలర్లలో ప్రియాంక ఆకట్టుకుంది. కానీ వీళ్లు ఈ సినిమాలకు ఎంత వరుకు ఉపయోగపడతారు అన్నది చూడాలి. కథ కంటెంట్ లో నాయికల పాత్రలకు ఉండే పరిధిని బట్టి వీళ్లకు గుర్తింపు దక్కుతుంది. ఇష్క్ చిత్రానికి ఎస్.ఎస్.రాజు దర్శకత్వం వహించగా సూపర్ గుడ్ ఫిలింస్ అధినేతలు నిర్మించారు. కిరాక్ పార్టీ దర్శకుడు శరణ్ కొప్పిశెట్టి తిమ్మరుసు చిత్రానికి దర్శకత్వం వహించారు. బడ్డింగ్ హీరోల థ్రిల్లర్ డ్రామాలు థియేటర్లకు రప్పిస్తాయా? లేదా? అన్నది ఇప్పటికైతే సస్పెన్స్.

# వరల్డ్ బిగ్గెస్ట్ హిట్ సిరీస్ ట్రైలర్ కి డేట్ ఫిక్స్.!




ఈ కరోనా ప్యాండమిక్ మూలాన ఏమో కానీ ఓటిటి సంస్థల వారికి జరిగినంత మేలు ఇంకెవరికీ జరగలేదు అనే చెప్పాలి. గత లాక్ డౌన్ మూలానే ఓటిటి కంటెంట్ చాలా మేర ఎంటర్టైన్మెంట్ వీక్షకులకు చేరింది. దీనితో అలా చాలా మందికి చాలా విషయాలే తెలిసాయి. మరి ఎంతో పాపులర్ అయ్యినటువంటి వెబ్ సిరీస్ ల కోసం కూడా తెలుసుకున్నారు. మరి వాటన్నిటిలో కూడా బిగ్గెస్ట్ హిట్ సిరీస్ ఏదన్నా ఉంది అంటే నెట్ ఫ్లిక్స్ లో ప్రసారం అయ్యే స్పానిష్ సిరీస్ "లకాసా డి పాపెల్" ఇంగ్లీష్ లో "మనీ హేస్ట్" అనే అంటారు అంటారు. ప్రపంచంలోనే అత్యంత పాపులర్ అండ్ భారీ ఫ్యాన్ అందుకున్న సిరీస్ ఇదే.. ఇప్పటి వరకు నాలుగు సీజన్లు రాగా ఐదవ సీజన్ కోసం ప్రతి ఒక్కరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. మరి ఇది కూడా రెండు పార్టులుగా విడుదల కానుండగా వాటిలో మొదటి పార్ట్ ట్రైలర్ లాంచ్ కి డేట్ ఫిక్స్ అయ్యిపోయింది. దానిని ఈ హిట్ సిరీస్ లో ఇంట్రెస్టింగ్ క్యారెక్టర్ అయినటువంటి ప్రొఫెసర్ రోల్ చేసిన అల్వారో మోర్తే తెలిపాడు. వచ్చే ఆగష్టు 2న ఈ బిగ్గెస్ట్ హెహిట్ సిరీస్ ట్రైలర్ వస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేసాడు. దీనితో ఈ సిరీస్ అభిమానులు అంతా ఎంతో ఆసక్తిగా ఆ డేట్ కోసం ఎదురు చూస్తున్నారు.

# కేవలం ప్రకటనలతోనే ఆ జంట అంత సంపాదిస్తున్నారట





సినీ హీరోయిన్లు అన్నంతనే గ్లామర్ షో తప్పనిసరి అన్న భావన ఉంటుంది. అందుకు భిన్నంగా.. చీరకట్టుతో కోట్లాది మంది మనసుల్ని దోచుకునే నటీమణులుచాలా తక్కువగా ఉంటారు. ఆ కోవలోకే వస్తారు సినీనటి స్నేహ. అందం.. దానికి తగ్గ అభినయంతో ఆమె తెలుగు.. తమిళ ప్రేక్షకుల మనసుల్ని దోచేశారు. తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేని స్నేహ.. తెలుగులో ప్రియమైన నీకు సినిమాతో తన కెరీర్ ను షురూ చేశారు. ఆ తర్వాత పలు సినిమాలు చేసినప్పటికీ.. గ్లామర్ గా కనిపించటం కోసం ఎప్పుడూ హద్దులు దాటలేదు. ఆ మాటకు వస్తే.. మిగిలిన హీరోయిన్ల మాదిరి అందాల ప్రదర్శనకు నో అంటే నో అని చెప్పేవారు. దీంతో బాపు బొమ్మలా కనిపించే స్నేహకు మహిళా అభిమానులే కాదు.. యూత్ లోనూ క్రేజ్ ఉంది. తెలుగులోసినిమాలు చేస్తూ తమిళంలోనూ సినిమాలు చేసిన ఆమెకు.. అక్కడ పెద్ద ఎత్తునఆఫర్లు వచ్చాయి. దీంతో.. తెలుగులో తక్కువ సినిమాలే చేశారు. తమిళంలో 'అచ్చాముందు అచ్చాముందు' అనే సినిమా షూటింగ్ వేళలో హీరో ప్రసన్నతో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారటం..తర్వాత వారిద్దరు పెద్దల అంగీకారంతో పెళ్లి చేసుకున్నారు. 2012లో పెళ్లైనప్పటికి ఓవైపు సినిమాలు చేస్తూనే.. మరోవైపు వాణిజ్య ప్రకటనల్లో నటించే వారు ఈ దంపతులు. సినీ ప్రపంచంలోని చాలా జంటలకు భిన్నంగా..మేడ్ ఫర్ఈచ్ అదర్ అన్నట్లుగా ఉండే ఈ జంటకు మంచి ఫాలోయింగ్ ఉంది. దీంతో వారికి వాణిజ్య ప్రకటనల్ని జంటగా చేయాలనే ఆఫర్లు తరచూ వస్తుంటాయి. రియల్ లైఫ్ లో మాదిరే రీల్ లైఫ్ లోనూ వీరి జంట సక్సెస్ ఫుల్ అని చెప్పాలి. వీరిద్దరి జోడీ సూపర్ హిట్ కావటంతో పాటు.. షూటింగ్ వేళలోనూ వీరిద్దరు ప్రదర్శించే కమిట్ మెంట్ సైతం పలు వాణిజ్య సంస్థలు వీరితో యాడ్స్ చేయటానికి ఆసక్తిని చూపిస్తారని చెబుతారు. టాలీవుడ్..కోలీవుడ్ లో మరే సినీ జంటకు లేని రీతిలో క్రేజ్ ఉన్న ఈ జంట కేవలం యాడ్స్ తోనే రూ. 3.5కోట్లు సంపాదించారని చెబుతున్నారు. ఇంత భారీగా ప్రకటనల మీద ఆదాయం పొందే అతి కొద్ది మందిలో ఈ జంట ఒకరని చెబుతారు. స్టార్ డమ్ ఉన్నప్పటికి వినయం.. కష్టపడి పని చేసే తత్త్వం ఈ జంటకు మరిన్ని అవకాశాలు వచ్చేలా చేస్తున్నాయని చెప్పక తప్పదు.

# శర్వా మూవీ గురించి ఇంట్రెస్టింగ్ గాసిప్




శర్వానంద్ ప్రస్తుతం మహాసముద్రం.. ఆడవాళ్లు మీకు జోహార్లు మరియు ఒకే ఒక జీవితం సినిమాల్లో నటిస్తున్నాడు. ఈ మూడు సినిమాలు బ్యాక్ టు బ్యాక్ ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. భారీ అంచనాల నడుమ రూపొందుతున్న ఈ మూడు సినిమాలు మాత్రమే కాకుండా శర్వా ఖాతాలో మరిన్ని సినిమాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే శర్వా కొన్ని కథలకు ఓకే చెప్పాడని.. వాటికి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ జరుగుతున్నట్లుగా చెబుతున్నారు. శర్వా కాంపౌండ్ నుండి అందుతున్న సమాచారం ప్రకారం ఒక టైమ్ ట్రావెల్ కథను ఆయన చేయబోతున్నాడట. తమిళ హీరో సూర్య 24 అనే టైమ్ ట్రావెల్ సినిమా తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ సినిమాకు మంచి స్పందన వచ్చింది. ప్రస్తుతం ప్రభాస్.. నాగ్ అశ్విన్ ల కాంబోలో రూపొందుతున్న సినిమా కూడా టైమ్ ట్రావెల్ అంటూ వార్తలు వస్తున్నాయి. త్వరలోనే శర్వానంద్ మొదలు పెట్టబోతున్న కొత్త సినిమా కూడా టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ అంటూ సమాచారం అందుతోంది. అయితే ఇప్పటి వరకు వచ్చిన టైమ్ ట్రావెల్ సినిమాలతో పోల్చితే ఈ సినిమా విభిన్నంగా ఉంటుందని శర్వానంద్ సన్నిహితులు చెబుతున్నరాఉ . ప్రస్తుతం ఐడియాపై చర్చలు జరుపుతున్నారని.. శర్వాకు బాగా నచ్చిన ఈ పాయింట్ ను కథగా మల్చే పనిలో రచయితలు ఉన్నారంటూ వారు చెబుతున్నారు. శర్వానంద్ విభిన్నమైన కథలను ఎంపిక చేసుకుంటూ ఎప్పటికప్పుడు తనను తాను నటుడిగా ప్రూవ్ చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నాడు. కనుక ఈ టైమ్ ట్రావెల్ సినిమా లో కూడా ఖచ్చితంగా శర్వానంద్ తన బెస్ట్ ఇచ్చి సక్సెస్ దక్కించుకుంటాడనే నమ్మకంను అంతా వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చేస్తున్న సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు శర్వా వెయిట్ చేస్తున్నాడు. కరోనా కారణంగా సినిమాలు ఆలస్యం అవుతున్నా ఒకసారి కరోనా పరిస్థితులు కుదుట పడితే బ్యాక్ టు బ్యాక్ అయిదు ఆరు సినిమాలతో శర్వానంద్ ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందంటున్నారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com